ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం ** Regd. A-309

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
బ్యాలియల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18 1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 కాలమ్స్ ... 1-20
కంపెనీ టెండర్లు కోర్టు నోటీసులు సెం.మీ ... 2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ... 1-60
వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వివాహములకు
బనారస్, బెంగళూర్, ధర్మవరం, కంచి, గద్వాల్, సేలం, కోయంబత్తూర్, మధుర
చీరలు
సరిక్రొత్త నమూనాలు సరసమైన ధరలకు లభించును
తప్పక దయచేయండి
జి. అచ్యుతం
పత్తర్ గట్టి - హైదరాబాద్ ఫోన్ నెం. 45808

111442

సంపుటి 6 ; సంచిక 210 ★ సికిందరాబాద్ 5-5-1966 గురువారం ★ 4 పేజీలు: 8 పైసలు

ఇండియా కోరిన రీతిలో ఎట్టి షరతులు లేకుండా ఆర్థిక సహాయం

అశోక్ మెహతాకు అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ పరామర్శ

వాషింగ్టన్, మే 4 (పి. టి. ఐ)

ప్రెసిడెంట్ జాన్సన్ నేడు శ్రీ అశోక్ మెహతాతో జరిపిన చర్చలలో ఇండియా అభివృద్ధి అవసరాలవట్ల ప్రత్యేకాసక్తి కనబరచారని. ఎట్టి నిబంధనలు షరతులు విధించకుండా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

భారత అభివృద్ధి పథకాల స్వరూప లక్ష్యాలను గురించి వివరించవలసినదిగా శ్రీ మెహతాను జాన్సన్ కోరారు.

(మరొకరు చేసేది వినడానికంటే తాను ఇతరులకు చెప్పడానికి బాగా అలవాటుపడిన జాన్సన్ ఈ విధంగా కోరడమే ఆసాధారణమైన విషయం.)

భారత ప్రణాళికలగురించి శ్రీ మెహతా వివరించగా, ఇండియా కోరిన రీతిలో సహాయం చేయాలనేదే అమెరికా అభిలాష అని జాన్సన్ చెప్పినట్టు తెలుస్తున్నది

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికా పర్యటనవల్ల ఆమెరికాలోని మానవ్యమైనది సైతం ఇండియాపట్ల ఆసక్తి జనించినదని జాన్సన్ చెప్పినట్టు తెలుస్తున్నది భారత పాకిస్తాన్ సంబంధాలు వియత్నామ్ సమస్య కూడా నేటి చర్చలలో జాన్సన్ ప్రస్తావించినట్టు తెలుస్తున్నది

భారత-పాకిస్తాన్ దేశాల రెంటి అభివృద్ధి అమెరికా కోరుతున్నదని అర్థమౌతోంది గానూ నిధులను సంఘర్షణలకు వృథా చేయరాదని జాన్సన్ చెప్పినట్టు తెలుస్తున్నది

పాలింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకొని 50 నిముషాల పేపు సంభాషించినట్టు పి.టి.ఐ ప్రత్యేక పత్రికరి శ్రీ పి. రాఘవన్ తెలిపారు

ఇండియాపట్ల ఇండియా అభివృద్ధి పట్ల జాన్సన్ కనబరుస్తున్న ప్రత్యేకాసక్తివల్ల శ్రీ మెహతా బాగా ప్రభావితులైనారని ఆయన వ్రాశారు.

శ్రీ మెహతా రేపుమరోసారి ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకొంటారు.

శ్రీ అశోక్ మెహతాను కలుసుకోవడం ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణీతకార్యక్రమంలో లేనప్పటికి నేడు సంభాషణలు జరుపడమేగాక మళ్ళీ రేపుకూడా డిన్నర్‌స్కతో చర్చలఅనంతరం సంభాషణలను కొనసాగించేదలచారు. శ్రీ మెహతా ప్రెసిడెంట్ జాన్సన్‌ను మెప్పించగలిగారని విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఈరోజు సాయంత్రం శ్రీ మెహతా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షునితో బహుశా తుది చర్చలు జరుపుతారు. ఆ తరువాత వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ జాన్సన్ విదేశ సాయకార్యదర్శి గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తున్న విందుకు హాజరవుతారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు పూర్తియైన విమ్మట ఈ సంవత్సరం ఇండియాకు అమెరికా చేయగల సహాయమేంటో డీన్ రస్క్ మాత్రప్రాయంగా తెలియచేయగలరని వారం రోజుల క్రితం అమెరికాసహాయశాఖ అధికారులు తెలిపారు.

శ్రీ మెహతా నిన్న ఉదయం అట్లాంటా నుండి రాగానే ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు వుడ్స్‌తో రెండు గంటలకు పైగా చర్చలు జరిపారు.

ప్రపంచ బ్యాంకు చేయగలసహాయం పరిమాణం, స్వరూపం గురించి శ్రీ మెహతా వుడ్స్‌తో చర్చలు సాగించారు.

సహాయ పథకాలపై చర్చ జరగడంలో ప్రపంచబ్యాంకు నిధికి వచ్చిన దేశ ఆర్థికవ్యవస్థకు మాతన స్థితిని నివ్వడానికి ఇండియా ఏం చేయదలచింది ఏం చేస్తే బాగుంటుంది అని ప్రపంచ బ్యాంకు భావిస్తున్నది. అనే అంశంపై పరిశీలన సాగింది.

సహాయ పరిమాణంపై చర్చ జరగడంలో ఇండియాకు వివిధ లక్ష్యాలను సాధించడానికి కావలసిన అవసరాలేమిటో అందుకాటులోనున్న సహాయ నిధులేవి నిర్దిష్టంగా కొంత మొత్తంపై వివిధంగా ఉపయోగించబడుతుంగూరు, మొదలుగాగల ప్రశ్నలు పరిశీలనకు వచ్చాయి

సహాయకార్యక్రమం ఇండియా ప్రణాళిక మొదటి సంవత్సరం కోసం 150 మిల్లియన్ డాలర్లు రుణసహాయం కోరుతున్నానని శ్రీ అశోక్ మెహతా అధికారికి జనవరిలోనే ప్రకటించారు

మూడవ ప్రణాళికలో దేవట్టిన తయారాత గత సెప్టెంబరులో 68 కోట్ల 50 లక్షల రుణ సహాయం నిలిపివేత ఫలితంగా పూర్తికాకుండా ఆగిపోయిన ప్రాజెక్టుల కోసం కావలసిన మరూరు 10 కోట్ల డాలర్లు ఈ మొత్తంలో చేరి లేదు

మాత్ర బాగ్దాదాలమాట వి ప్పడం చివరి ముందు విషయం మాత్రమే అలోచించుకోవాలన్న పై ఖరిని అశోకుడు పట్టుదల వహించినప్పటికీ కూడా ఈ ప్రాజెక్టుల అవసరాలను ఈ సంవత్సరం అవసరాలలో చేర్చక తప్పదన్నది, ఇండియా అభిప్రాయం.

జాతీయరాష్ట్రాలతో మాడిన యితి వృత్తాలతో ఈ రెండు చిత్రాలను నిర్మించారు

పరిశీలనకువచ్చిన కాలపు చిత్రాలలో ప్రధాని స్వర్ణపతకాని పొందడానికి అర్హమైన చిత్రంపదేపదే సెంట్రల్ కమిటి అభిప్రాయ పడ్డది. కాలపు చిత్రాలవల్ల నిర్మించిన సుగరుడాలీ లక్ష్మీలకొమ్మ చిత్రాన్ని మెరిట్ సర్టిఫికేట్ పొందడానికి అర్హమైనదిగా నిర్ణయించారు, ఈ చిత్రానికి మెరిట్ సర్టిఫికేట్ ఇస్తూ దర్శకునికి 2500 రూపాయల నగదు బహుమతిని నిర్మాతకు 10 వేల రూపాయల నగదుబహుమతిని అందచేస్తారు. చిల్డ్రన్ ఫిల్మ్స్సొసైటీకి చెందిన యాజ్‌యులెక్కలో చిత్రానికి అలిండియా మెరిట్ సర్టిఫికేట్ అనుమతి. కాస్ట్యూమ్ జాక్కారుపతకాన్ని పొందడానికి అర్హమైన ఒక్క కాస్ట్యూమ్ మోటరీచిత్రమూడ లేదన్న అభిప్రాయాన్ని సెంట్రల్ కమిటి వెలిబుచ్చింది లోపెన్‌హారిజన్ ఇంగ్లీషు కాస్ట్యూమ్‌మోటరీ చిత్రానికి మెరిట్ సర్టిఫికెట్ పొందడానికి అర్హమైనదిగా నిర్ణయించారు. దీని నిర్మాతకు దర్శకునికి నిడి విడిగా రెండు వేల రూపాయలు ఐదువందల రూపాయల నగదు బహుమతులను ఇస్తారు. ఫిల్మ్ డివిజన్ నిర్మించిన కాస్ట్యూమ్ మోటరీచిత్రం "అజాన్ ఇండియా" కు మెరిట్ సర్టిఫికెట్ ఇవ్వవలసిందని సెంట్రల్ కమిటి సభ్యులు సిఫార్సు చేసారు.

కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందడానికి అర్హమైన ఉత్తమ తమిళ చిత్రాలుగా ఎన్నికైన బాటిలో హిందీ తెలుగు చిత్రాలు యివి:-

హిందీలో మహిద్ చిత్రానికి రాష్ట్రపతి రజత పతకం "ఊంచేలాగ్ గ్రైడ్" చిత్రాలకు మెరిట్ సర్టిఫికట్లు తెలుగులో అంతస్తులు చిత్రానికి రాష్ట్రపతి రజత పతకం, "పల్నాటియుద్ధం" మనమలు మమతలు చిత్రాలకు మెరిట్ సర్టిఫికెట్టు ఇవ్వాలని సెంట్రల్ కమిటి సిఫార్సు చేసింది.

రైళ్ళలో ప్రేలుళ్ళకు నాగా విద్రోహులే కారణం

శ్రీ శాస్త్రి ప్రకటన

షిల్లాంగ్ మే 4 (యుఎన్ ఐ)

నాగా విద్రోహులు సైనిక దళాలపై ఆదేశాలే ఇటీవల రైలు ప్రేలుడు సంఘటనలకు కారణమని ఇప్పుడు లభిస్తున్న సమాచారంవల్ల తెలుస్తున్నదని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. శాస్త్రి నేడు ఇక్కడ అన్నారు

నాగా శాంతిరక్షక సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి కల కారణాలను వివరిస్తూ పైవిధంగా అన్నారు.

నాగా అజ్ఞాతోద్యమ వాయకులకు తెలియకుండానే వారి సైనికదళం అటువంటి విద్రోహ చర్యలకు పాల్పడినప్పటికి వాయకులు వారిని అదుపులో పెట్టలేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.

అస్సామ్‌లో ఇటీవల రైళ్ళలో సంభవించిన ప్రేలుడు సంఘటనలు "అతిక్రూరమైనవని ఆయన ఖండించారు.

ప్రధానితో చర్చలకు వాసర్, టిటో సంకల్పం

బెల్గ్రేడ్ మే 4 పి. టి ఐ

అంతర్జాతీయ రంగంలో ప్రస్తుతం నెలకొనున్న ఉద్రిక్తతల పరిష్కారానికి అలీన రాజ్యాలు గైకొనగలిగిన చర్యలను గురించి వాసర్-టిటో చర్చలుజరిపినట్టు అధికారవర్గాలవారు తెలిపారు.

నిరాయుధీకరణ విషయంలో అలీన రాజ్యాలు చేయగలిగినశ్రమిని గురించి కూడా వారు చర్చలు జరిపారు.

మహామొదలైన రాజ్యాలలో సంభవించిన పరిణామాలను వాసర్ వివరించారు.

ఇండియా, ఈజిప్టు యుగోస్లావియాల శిఖరాగ్రసభ ఏర్పాటు అవసరాలగురించికూడా వారు చర్చలు జరిపినట్టు అధికారవర్గాలవారు తెలిపారు.

'అంతస్తులు' చిత్రానికి రాష్ట్రపతి రజత పతకం

న్యూఢిల్లీ, మే 4 [పి టి. ఐ]

1966 లో తయారైన పలువ చిత్రాలలో ఉత్తమచిత్రంగా నిర్ణయించిన కెమన్‌కు [మళయాళి చిత్రం] రాష్ట్రపతి స్వర్ణ పతకం లభించింది.

ఈ సందర్భంగా కెమన్ చిత్రం నిర్మాత శ్రీ బాబుకు 20 వేల రూపాయల నగదు బహుమతి. దర్శకుడు శ్రీ రామకరియన్‌కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ఇస్తారు.

ఈ వెల 26 వ ఇక్కడ జరిగే విశ్వలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఫిల్మ్ అవార్డులను బహూకరిస్తారు.

రెండవ ఉత్తమ చిత్రంగా ఎన్నికైన బెంగాలీ ఫిల్మ్ అధికి అలిండియా మెరిట్ సర్టిఫికెట్ ను ఇస్తారు. ఈచిత్రం నిర్మాతలకు 10 వేలరూపాయల నగదు బహుమతిని అందచేస్తారు. మూడవ ఉత్తమ చిత్రంగా లిస్టయిందిన హిందీ ఫిల్మ్ చోటీ చోటీ బాత్ (అలిండియా) మెరిట్ సర్టిఫికెట్ ఇస్తారు.

ఉత్తమ కథారచయితలుగా ఎన్నికైన "చోటీ చోటీ బాత్‌కు" మహిద్ ఫిల్మ్‌ల కథారచయిత శ్రీ మోతిబాల్ లాలవంశికి మెరిట్ సర్టిఫికేట్ ఇస్తారు. ఈ రెండుచిత్రాలకూ పిడివిడిగా 20 వేల రూపాయల నగదు బహుమతులను అందచేస్తారు.

జాతీయభాషాలతో మాడిన యితి వృత్తాలతో ఈ రెండు చిత్రాలను నిర్మించారు

ప్రపంచ ఆరోగ్యసంస్థ ఉపాధ్యక్ష పదవికి సుశీలానయ్యర్ ఎన్నిక

జనీవా మే 4 (రాయిటర్)

ప్రపంచ ఆరోగ్యసంస్థ అధ్యక్షుడుగా స్విస్ దేశస్థుడు డాక్టర్ అర్నాల్ సాటర్ ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా ఇండియా ప్రతినిధి డాక్టర్ సుశీలా నయ్యర్, బల్గేరియా ప్రతినిధి డాక్టర్ బి. ఎన్ డియాకోఫ్ ఈక్వెడార్ ప్రతినిధి లోల్డాసీగారెస్ ఎన్నికైనారు.

126 దేశాలకు చెందిన 400 ప్రతినిధులు ప్రపంచ ఆరోగ్య సంస్థల 19వ సమావేశాలకు హాజరైనారు.

నాగా సమస్య పరిష్కారానికి ఇంకా స్కాట్ కృషిచేస్తారట

దేశబహిష్కరణ ఉత్తర్వుపై లండన్ పయనం

కలకత్తా మే 4 (పిటిఐ)

నాగా సమస్య పరిష్కారానికి శాయశక్తులా కృషిచేయగలనని రివరెండ్ మైఖేల్ స్కాట్ నేడుఇక్కడ అన్నారు.

దేశంనుండి వెళ్ళిపోవలసిన ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బ్రిటన్‌కు వెళ్ళే నిమిత్తం గౌహతినుండి ఇక్కడకువచ్చిన అనంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

స్కాట్‌కు "ఎస్కార్ట్"గా అస్సామ్ పోలీసు అధికారి వచ్చారు.

నాగా అజ్ఞాతోద్యమ వాయకులకు ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సంభాషణలు కొనసాగిచర్యలు రూపందరించగల పని ఆయన ఆశాభావం ప్రకటించారు.

రైళ్ళలో ఇటీవల జరిగిన ప్రేలుడు సంఘటనల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ "అమానుష" మైన అటువంటి చర్యలకు అజ్ఞాత నాగాలే పాల్పడ్డారనడానికి తనకు ఎటి ఆధారం లభించలేదని ఆయన అన్నారు.

నాగా అజ్ఞాతోద్యమ వాయకులను ప్రభుత్వానికిమధ్య చర్చలు సాగకుండా చూసే నిమిత్తమేవరో ఈ విద్రోహ చర్యలకు పాల్పడినట్టు తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

దేశంనుండి తనను బహిష్కరించడాన్ని గురించి ప్రశ్నించగా తనపట్ల భారత ప్రభుత్వ వైఖరి మారినదని భావించవలసినదే. పొర్లమెంటు ఒత్తిడివల్ల ఈ విధంగా వ్యవహరించి ఉండవచ్చునని ఆయనసమాధానమిచ్చారు.

తనను బహిష్కరించడం "నిర్హేతుకమైన చర్య"అనీ అయితే. నాగా శాంతి చర్చల కొనసాగింపునకు ఇదిఆటంకం కాజాలదని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

లండన్ వెళ్ళిన అనంతరం నాగా విద్రోహాయకుడు ఫిజోతో కాబోయే పరిణామాలపై చర్చలు జరపగలనని ఆయన అన్నారు.

పేటి కాత్రి ఆయన విమానంలో లండన్ వెళ్ళారు

కెనడా ప్రభుత్వంపై అభినందన తీర్మానం ఓటమి

అట్లావా, మే 4 [ఏ యఫ్. పి]

రాజకీయ లక్ష్యాల సాధనకై పోలీసు శాఖను ఉపయోగించుకున్నారని ఆరోపిస్తూ లెస్టర్ పియర్సన్ ప్రభుత్వంపై కెనడా పార్లమెంటులో కన్సర్వేటివ్ పక్షం ప్రతిపాదించిన అభినందనతీర్మానం 188-108 ఓట్ల తేడాతో వీగిపోయింది

పార్లమెంటు సభ్యుల కార్యకలాపాలను గురించిన సమాచారం అందజేయాలని. తనను కోరినట్టు పోలీసు శాఖ అధిపతి ఒక కేసులో సాక్ష్యమిస్తూ వెల్లడించిన అంశాలు ఆధారంగా ఈ అభినందన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

లెస్టర్ పియర్సన్ ప్రభుత్వానికి పార్లమెంటులో స్వల్ప మెజారిటి మాత్రమే కలదు.

ఒక మంత్రిపై వచ్చిన అపవాదు విషయమై జరిగిన విచారణలో సాక్ష్యమిస్తూ కెనడా పోలీసుశాఖ అధిపతి పై విషయం వెల్లడించారు.

ఈ విషయం వెల్లడయిన వెంటనే తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేలరేగిన సంచలనాన్ని పురస్కరించుకొని ప్రధాని లెస్టర్ పియర్సన్ స్వయంగా పార్లమెంటు సమావేశంలో పాల్గొని తర్కానికి సమాధానమిచ్చారు

సభ్యుడైన లెస్టర్ పియర్సన్ అస్వస్థులుగా ఉన్నందున చికిత్సకై ఆస్పత్రిలో చేరారు

అభినందన తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొనడానికై ఆయన అస్పత్రి నుండి వచ్చారని పార్లమెంటు భవనాలకి వచ్చారు.

పి.వి.జి. కి సాంస్కృతిక వ్యవహారాలశాఖ అప్పగింత

హైదరాబాదు మే 4 ఎన్ఎస్ పోర్టుఫోలియో లేని మంత్రిగా ఉన్న శ్రీ పి వి జి. రాజుకు సాంస్కృతిక వ్యవహారాల శాఖ అప్పగించారు.

రెండు సంవత్సరాలక్రితం కాకుపరాదంలో శివంగా గాయపడిన కారణంగా ఇంతవరకు ఆయనకు ఏశాఖ అప్పగించలేదు. ఇప్పుడు ఆయనకు పూర్తిగా స్వస్థత చిక్కినందు వల్ల సాంస్కృతిక వ్యవహారాలశాఖ అప్పగించారు.

ఆయన నేడు పదవీప్రమాణానికి వెళ్ళి తమ పదవీకార్యక్రమం నిర్వహించడం ప్రారంభించారు ఈ సందర్భంలో తోటి మంత్రులూ మిత్రులూ అభిమానులూ ఆయనకు అభినందనలు తెలిపారు

ఇంతవరకూ సాంస్కృతిక వ్యవహారాలశాఖనుకూడా నిర్వహిస్తున్న శ్రీ యం. ఆర్. అప్పారావు ఇక ఎక్సైజ్ మద్యనిషేధశాఖను నిర్వహిస్తారు.

చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రోత్సాహం కొనసాగగలదని రాజ్ బహదూర్ ప్రకటన

భోపాల్ మే 4 (యు. ఎన్. ఐ)

అసత్య వార్తలను ప్రచురించే పత్రికలను ప్రభుత్వం సహించదని కేంద్ర సమాచారమంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు ఇక్కడ హెచ్చరించారు.

వ్యక్తిరూపణ అక్రమ ఆరోపణలు పాల్గొంటే పత్రికలను ఏ ప్రభుత్వమూ మన్నించదని. ఇట్టి పత్రికలు ప్రజలకు శత్రువులనీ శ్రీ రాజ్ బహదూర్ అన్నారు

చిన్న తరహా, మధ్యతరహాపత్రికలకు సరైనగౌరవాలుకల్పించి ప్రోత్సహించడం ప్రభుత్వ విధానమని శ్రీ రాజ్ బహదూర్ పునరుద్ఘాటించారు.

"రైనిక మధ్యప్రదేశ్" అనే హిందీ దిన పత్రికకు పాత్రికోత్సవం జరిపిన సందర్భంలో కేంద్రమంత్రి పై విధంగా అన్నారు

వ్యాపారప్రకటనల విషయంలోమార్పిరుమతి చేసుకునే కొన్ని ముద్రణ పరికరాల విషయంలోనూ చిన్న పత్రికల పట్ల ప్రభుత్వం అభిమానంతో వ్యవహరించగలదని మంత్రి ప్రకటించారు.

చిన్న పత్రికలపట్ల ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నందుకు గాను వచ్చిన విమర్శలను మంత్రి ఖండించారు పెద్ద పత్రికల అవసరాలను కూడా ప్రభుత్వం గమనిస్తున్నదని ఆయన నివేదించారు

పత్రికలకు ఇచ్చే మ్యాప్ సింటోటాను పెంచదలచినటుకూడా ఆయన తెలియజేసారు దిగుమతి చేసుకుంటున్న న్యూస్‌ప్రింట్ ను 75 శాతం ఇవ్వదలచినట్టు మంత్రి వెల్లడించారు వేపా మిల్లు కాగితాన్ని 16 శాతం ఇవ్వనున్నందున పత్రికలు పదిశాతం మాత్రమే తెల్ల కాగితాన్ని వాడవలసివస్తుందనిఆయన చెప్పారు.

పెద్ద పత్రికలలో 80 శాతం చోటును ప్రకటనలతో నింపుకుంటారనీ అందువల్ల చిన్న పత్రికలకు ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు.

"కాన్స్టిటిటిన్ ఇన్ సిట్యూట్" లో కూడా శ్రీరాజ్ బహదూర్ ప్రసంగించారు.

విదేశీ వార్తాసంస్థలు తమదేశాల విధానాలకు అనుగుణంగా ఉండటం కోసం వార్తలను వక్రీకరించి చిత్రించినట్టు దేశ పత్రికలకు అందజేస్తున్న విధానాని శ్రీ రాజ్ బహదూర్ ఖండించారు.

ప్రపంచ సంఘటనలను గురించి తమ పత్రికలలో సరైన సమాచారంప్రచురితమయ్యేటట్టు ఆసియా. ఆఫ్రికా ఖండాలలోని దేశాలు శ్రద్ధ వహించాలని ఉద్బోధించారు.

దేశంలో రెండు శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పే కార్యక్రమం సంవత్సరంలోపూర్తికానున్నట్టు మంత్రి వెల్లడించారు.

బుద్ధభగవానుని బోధనలే నేటికి అనుసరణీయం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, మే 5 (పిటిఐ)

అశోకుని కాలంలోవలె ఈ 20వ శతాబ్దంలోని భారతప్రభుత్వ విధానాలు కూడా బుద్ధ భగవానుని బోధనలే ప్రాతిపదికగా కొనసాగుతాయనిప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు.

బుద్ధజయంతి ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆమే పై విధంగా ప్రకటించారు.

బుద్ధుడు బోధించినట్టు సత్యమైన మార్గానుసరణలోనే దేశ శక్తి ఇమిడి ఉన్నదని, నేటి మారిన పరిస్థితులలో కూడా అదే సరియైనదని ఆమె అన్నారు.

ఏదేశమైనా తన శక్తిని నిరూపించుకోవడానికితనకాడు బలప్రదర్శనలపరంగా లేదు. ప్రజల ఆలోచనా రీతి యథాతథంగా పురోగమించి అగత్యమే అన్నారు.

బుద్ధుడు బోధించిన భారత తాత్వికులు ప్రపంచంలో ప్రపంచంలో వలుకుబడి సంపాదించడానికి శక్తివంతులు

ఇండోనేషియా కమ్యూనిస్టు నాయకుడు లుక్మన్ కాల్చివేత

జకార్తా మే 4 (యుఎన్ ఐ)

జకార్తా నగరానికి సమీపాన గత వారం రోజులక్రితం ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మరియు మాజీ మంత్రి ఎం. లుక్మన్ పారిపోవడానికి యత్నించగా సైనికులు ఆయనను చంపివేసినట్టు జకార్తాలో వార్తాసంస్థ వెలువడి ప్రకటించింది.

ఘసావల్ ప్రహసనంపై దర్యాప్తు ప్రారంభం

కొంబాయి, మే 4 (పిటిఐ)

ఘసావల్ లో విన్న జరిగిన పేలుడు సంఘటనను గురించి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

"సెంట్రల్ ఇంటెలిజెన్స్" (కేంద్ర నిరీక్షణశాఖ) వారుకూడా ఈ సంఘటనను గురించిదర్యాప్తుజరుపుతున్నారు ఇటీవల దేశంలో పేలుళ్ళు జరిగిన ప్రేలుడు సంఘటనలన్నింటికి ఏదైనా సంబంధం తిన్న దా అనే విషయమై తీవ్రంగా అధికారులు ఆచూకీ ప్రారంభించారు

సహకారచక్కెర మిల్లుల నిర్వహణపై దర్యాప్తు

పరిశీలక సంఘాన్ని నియమిస్తున్నట్టుమంత్రి ప్రకటన

హైదరాబాదు, మే 4 పిటిఐ

రాష్ట్రంలోని సహకార చక్కెర మిల్లుల నిర్వహణ వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పరిశీలక సంఘాన్ని త్వరలో నియమించనున్నట్టు రాష్ట్ర ఆర్థికపరిశ్రమల శాఖల మంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి నేడు ఇక్కడవిలేకరులకు వెల్లడించారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ నెల 22న ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 4 (యు ఎన్ ఐ)

వచ్చే సంవత్సరం పార్టీ తరపున ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి మరియొక ఆరు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతాయి

ఇటీవల ఎన్నికల సందర్భంలో మొత్తం కేంద్రమంత్రులు ఉపమంత్రులు ఈ సారి ఎన్నికల సంఘానికి మరియొక ఆరు రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతాయి

ఇటీవల ఎన్నికల సందర్భంలో మొత్తం కేంద్రమంత్రులు ఉపమంత్రులు కూడా వారి అధ్యక్షులు వివరిస్తూ ఈ సభ్యులు లభిస్తుంది మిగతా కేంద్రమంత్రులలో మరి కొందరు ఇప్పటికే పార్లమెంటరీ కార్యదర్శులై ఉన్నారు మిగిలిన వారు ఎన్నికల్లో ఎన్నుకొంటుంది

ఎన్నికలలో ఎన్నికైన సభ్యులు 516 మంది ఉన్నారు. వీరిలో కనీసం 80 లేక 85 శాతం మంది కాని ఎ.ఐ.సి.సి. సమావేశానికి హాజరైతే కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల ఎన్నికలలో పాల్గొనగలదని అనుకుంటున్నారు.

కేంద్ర ఎన్నికల సంఘానికి పోటీలేకపోతే అభ్యర్థులుగా దిగువ జాబితాలో పేరు నివేదిస్తున్నాయి వీరిలో శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ సంజీవయ్యకూడా ఉన్నారు.

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా. లూయిస్ ముఖ్యమంత్రి శ్రీ మహాదియా శ్రీ ఎస్.ఎన్.మిశ్రా, కేంద్ర మాలవీయ శ్రీ కమలాపతి త్రిపాఠి

పార్లమెంటరీ బోర్డులోని ప్రముఖ సభ్యుల పేర్లివి: శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ పి. వి. చవాన్. శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ జగజీవన్ రామ్ శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ ఒక స్థానం కంటా శక్తివంతులని ఉన్నది.

వివాహాల సందర్భంలో కొనే
చీరలు
కంచి
బనారస్
ఫ్రింటెడ్
కాంజీవరం
ఎబోలా, పై అండ్ పై
మా వద్ద లభించగలవు
సంస్థాన్
గద్వాల్ హ్యాండ్‌లూమ్ సెంటర్
అబిడ్ సర్కిల్, ఫోన్: 42058 హైదరాబాద్
(Vistas)

పంచాంగం

గురువారం మే 5

వ్యక్త శ్రీచంద్రమాన వైశాఖపవమాస పంచమ్యర వైశాఖకృష్ణ పాడ్యమి రాత్రి గం. 12-49ని॥ల వరకు తదుపరి విదియ విశాఖ రాత్రి గం 12-37 ని॥ల వరకు తర్వాత అమావాస్య వర్జ్యం ఉదయం గం 6-56 నిలను గం 8-39ని॥ల వరకు.

ఉదయము॥ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకార్యాలేవకూ క్రిడారంగ సంబంధ విషయములకూ ఉపనయనములకూ గృహములు భూములు కొనగోలు చేయుటకు శుభము కాదు.

మధ్యాహ్నోపాయం సమయములు ప్రయాణములకూ. బహిర గమనములకూ ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రులమండి సహాయపేతకు శుభము.

వ్యాపారరంగం.- మాకెలు మాచెగిండలు, ప్రత్తి ఉనపదార స్టాకులు, పేర్చుధర హెచ్చును వెండి బంగారము యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం 5, మే 66

వ్యక్తి ప్రధానమైన రాజకీయాలు

మన దేశంలో రాజకీయ సంరంభం కేవలం వ్యక్తుల నాశ్రయించుకుని ఉంటుంది. లక్ష్యాలు, సిద్ధాంతాలు-వాటి ప్రాధాన్యం చాలా తక్కువ. చాదాపు లేదనే చెప్పాలి. పాలకవర్గంలో అది అవధి వందుకున్నది. నేటి ప్రతిపక్షాలు కూడా ఒక వాటి కాంగ్రెస్ గోత్రీకులే కనక, ఆ ప్రతి భం వారిలోనూ ఉంది. నిర్దిష్టమైన అర్థిక, రాజకీయ, వైదేశిక విధానాలలో సిద్ధాంత విభేదాలుంటే ముఠా తగాయిదాలను అర్థం చేసుకోవచ్చును. ఆ విషయంలో చెప్పుకోదగిన ఉపాహరణ కమ్యూనిస్టు పార్టీలో చీలిక. వాళ్లది కొంగా సిద్ధాంత సంఘర్షణ. అదే విధంగా జనసంఘం, ముస్లిమ్‌లీగ్ వంటి పార్టీలను పేర్కొనవచ్చును.

స్వతంత్రపార్టీ అనేది రకరకాల వ్యక్తులుకలిసి ఏర్పరచుకున్న క్లబ్బులాంటిది. అందులో ఎవరికీవారే స్వతంత్రులు. స్థానికంగా అది రంగులు మారుతూంటుంది. శ్రీ లచ్చన్నగారు శ్రీ మజీవుల శంఖారావాన్ని ఊదుతూంటారు. ఆచార్య రంగాగారికి కృష్ణ,గుంటూరు జిల్లాలలో ఉన్న పలుకుబడికి ప్రాతిపదిక ఏమిటో అందరికీ తెలుసు కాదని ఎంత ఖండించినా ఉన్న యథార్థాన్ని తుడిచిపెట్టడం అసాధ్యం. ఆయన ఎన్ని పార్టీలు మార్చినా, ఆయన అనుయాయులు తమ ఆలోచనాశక్తికి క్రమ కలిగించకండా, రంగాగారు చెప్పినది వేదవాక్యంగా భావించిఅనుసరిస్తారు. అనగా వ్యక్తి ఆరాధన తప్ప సిద్ధాంతాల ప్రమేయంలేదు. మానిఫెస్టోలూ, కరపత్రాలూ, ఆశయాల వివరణలూ— అన్నీ పసందుగా ఉండవచ్చు. వాటిలోని మహాదాశయాల ప్రకటనకన్న ఆచరణలో ఏమి జరుగుతున్నదనేది ముఖ్యం.

పెక్కు భంగుల సోషలిస్టు పార్టీలు వేరేఉన్నాయి. ఐతే- ఎవరి పొయ్యి వారిది. తమలో తాము కలహించి సంత భీషణంగా అధికార వార్తితో కూడా వారు కలహించరు. సిద్ధాంత విభేదాలనేవి ఒక సాకు; ఒకొక్క నాయకుడు ఒకొక్క పార్టీని స్థాపించి అనుయాయులను చెరుస్తాడు. ప్రతి నాయకునికీ అగ్రాసనాధిపత్యం కావలసి వచ్చినప్పుడు, విడిపోయి తనపార్టీ చెట్టుకోవడంతప్ప మార్గాంతర మేముంది? నిజంగా కావలసింది నాయకత్వపు భుజకీర్తులు. సిద్ధాంతాలగొడవ ఎవరికి కావాలి?

మధ్యయుగాలలో మతం పేరిట బహుళ సంఖ్యాకంగా వర్గాలూ తెగలూ ఉండేవి. ఇప్పుడు కూడా ఉన్నాయి. ఐతే మత సిద్ధాంతాలనేవి నేడు ఫ్యాషన్ కాదు కనుక, రాజకీయపార్టీలుగా రూపాంతరం చెందాయి. అదే సైకాలజీ అవే ప్రోద్బలకారణాలు. బాహ్యసంకేతాలు మాత్రం మారాయి. హృదయోద్వేగాలు పురాతనమైనవేగాని, బాహ్యంగా వేషభాషలు మాత్రం కొత్తవి. పూర్వం దేవుళ్లను ఊరేగిస్తే, యివాళ రాజకీయ నాయకులను ఊరేగిస్తున్నారు. అలవాడు కింజామరలూ, స్తోత్రపాఠాలూ ఉంటే నేడు స్వాగత పత్రాలూ, భట్రాజీయపు ఉపన్యాసాలూ ఉన్నాయి.

ఇటువంటి మనస్తత్వం, చేష్టలు, ప్రజాస్వామ్యానికి పూర్తిగా చుక్కెదురు.

అన్నింటినీ మించిన విచిత్ర పార్టీ కాంగ్రెస్. దేశంలో ఎన్ని పార్టీలున్నాయో, ఎన్ని రాజకీయ సిద్ధాంతాలున్నాయో, వాటి ప్రతినిధులందరూ కాంగ్రెస్‌లో ఉన్నారు వీర హిందువులు, వీరముస్లిములు, కరడుగట్టిన క్యాపిటలిస్టులు, కమ్యూనిజమ్ కంటె ఒక మెట్టుపైకి వెళ్లాలని కంకణం దాల్చిన సోషలిస్టులు, సనాతనులు, పురాతనులు, మహారాజులు, మహారాణులు,— అందరూ కలిసి సహజీవనం సాగిస్తున్నారు. తక్కిన పార్టీల వారికి లేని అపూర్వ బలం వీరికుంది. ఇరవై యేళ్ల నుండి అవిచ్ఛిన్నంగా పదవిలో ఉండడంవల్ల సమాజంలోని అన్ని వర్గాలూ వీరి గుప్పెటలో ఉన్నాయి. మహా వటవృక్షంవలె దేశవ్యాప్తంగా వేళ్లుదన్ని స్థిరపడ్డారు.

పదవుల సంరక్షణకోసం వాళ్లకు సహజీవనం తప్పని సరియైంది. అందువల్ల సిద్ధాంత విభేదాలు వారిని బాధపెట్టవు. కొందరు ఘాటుగా ప్రసంగించి వేడి చల్లార్చుకుంటారు. తక్కిన వారు ఆ ప్రసంగాలను విని ఊరుకుంటారు. పార్టీ నిర్ణయాలు తీసుకోవలసి వచ్చినప్పుడు అందరూతగ్గిపోయి, పార్టీ స్వప్రయోజనాలకు అవసరమైన నిర్ణయాలనే తీసుకుంటారు.

కాదుపోదంటే, అధికారాన్ని కైవసం చేసుకోవడంకోసం లోలోపల ముఠాలుగా ఏర్పడి బలాబలాలు తేల్చుకుంటూంటారు. నాయకుల నాశ్రయించి ముఠాలు ఏర్పడతాయి. ఎక్కువ బలాన్ని నిరూపించగలిగిన నాయకుడికి అధికారం సంక్రమిస్తుంది. ప్రజలకు సంబంధించినంత వరకూ ఏ ముఠా నెగ్గినా ఒకటే: నిర్దిష్ట సిద్ధాంతాలనేవి, లజ్జాలనేవి ఎవరికీ లేవు కనుక, పరిపాలనా విధానాలు ఒక్కలాగే ఉంటాయి. ఎవరు అధికారంలో ఉన్నా బ్యూరోక్రసీ యంత్రాంగంపై ఆధారపడక తప్పదు. అదొక మహాయంత్రం; అనుక్షణం శాఖోపశాఖలుగా పెరుగుతూంటుంది. నానాటికీ ప్రజలకు దూరమై హింసిస్తున్నదిగాని తన పద్ధతులను మార్చుకోలేదు. మార్చగలిగే శక్తి పాలక వర్గానికి కొరవడింది.

ఆసియా దేశాలన్నింటిలోనూ భారత దేశం రాజకీయ సుస్థిరతను నిలబెట్టుకున్న మాట యథార్థమే; అందుకు కారణాలు వేరే ఉన్నాయి. ఐతే రాజకీయ సుస్థిరతచూసి ప్రజాస్వామ్యం వేళ్లు పాతుకున్నదనీ, వికసిస్తున్నదనీ, భ్రాంతి చెందడం పొరపాటు. వ్యక్తుల నాశ్రయించుకుని నడిచే రాజకీయాలు ఎంత మాత్రమూ ప్రజాస్వామికం కానేరవు. వ్యక్తి ఎంత మహోన్నతుడైనా, వ్యక్తికన్న సిద్ధాంతాలూ, ఆశయాలూ ముఖ్యమని గ్రహించి ఆ విధంగా ప్రవర్తించగలిగే జాతి మాత్రమే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగల్గుతుంది. రెండవ ప్రపంచయుద్ధంలో బ్రిటన్‌ను కాపాడిన చర్చిల్ వంటి మహానాయకుడిని యుద్ధంముగిసిన వెనువెంటనే బ్రిటిష్ ప్రజలు గద్దెదింపివేశారు. అందులోని గుణపాఠమేమిటి?

వ్యక్తుల చుట్టూ తిరిగే రాజకీయవ్యవస్థ ఏనాటికైనా దేశానికి ప్రమాదం తెచ్చిపెడుతుంది. ఆ చిహ్నాలు యిప్పుడిప్పుడే మన దేశంలో అంకురిస్తున్నాయి, మనకు సమృద్ధిగా ప్రతిపక్షాలున్నాయిగాని వాటిలో ఏ రెండింటికీ పొత్తులేదు. అసలవి ఎందుకు వెలిశాయో, వాటివల్ల దేశానికి ప్రజయోజనమేమిటో తెలియదు. ఆ నాయకులందరూ యిప్పుడు సమాలోచనలు జరిపి, కాంగ్రెస్ నువచ్చే ఎన్నికలలో ఓడించడానికి మార్గం అన్వేషిస్తున్నారు. అంతేగాని కాంగ్రెస్‌లో భుజకీర్తులు లభించక ఉక్రోషంకొద్దీ బయటకువచ్చి ఒక పార్టీ స్థాపించిన ప్రతినాయకునివల్లా మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అపకారం జరిగిందనీ, బలీయమైన ప్రతిపక్షం ఏర్పడడానికి అవకాశం లేకండా పోయిందనీ, ఆనాయకులు గ్రహించడం లేదు.

అమెరికాలో భారత విద్యార్థుల ప్రతిభ

మెస్టాటన్, మే 4

ఇతర దేశాలనుంచి చదువుల కోసం వచ్చేవారికి కొత్త పరిస్థితులు,అలవాట్లూ ఆచారాలు ఇబ్బందిగా ఉంటాయి. అయినప్పటికి కాన్సాస్ యూనివర్సిటీలో చదువుతున్న విదేశ విద్యార్థులలో కొందరే అమెరికన్ విద్యార్థులకన్న మిన్నగా చదువులలో రాణిస్తున్నారు.

గత పది సంవత్సరాలుగా ఈ యూనివర్సిటీలో చదువుకువస్తున్న భారతీయ విద్యార్థుల విషయంలో ఇదియథార్థం. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థయు.ఎస్.ఏ.ఐ.డి.) పథకంతో కాన్సాస్ యూనివర్సిటీకి గత పదేళ్లుగా వస్తున్న భారతీయవిద్యార్థులు ఈ విధంగా తమ ప్రతిభను వెల్లడించుకొంటున్నారు.

కాన్సాస్ రాష్ట్ర ప్రభుత్వ విద్య వ్యవసాయ విషయాల అధికారిడాక్టర్ జార్జ్ ఫిలిఁజర్ ఇటీవల ఈ విషయంలో ప్రత్యేక పరిశీలన జరిపారు. కనీసం 90 మంది భారతీయ విద్యార్థులను గురించి జరిపిన పరిశీలనను బట్టి వారు చేరిన మొదటి టరమ్ (సెమిస్టర్)లో అమెరికన్ విద్యార్థులకంటే కొంచెం వెనుకబడి ఉండేవారనీ, ఆ తరువాత టరమ్‌లలో అమెరికన్ విద్యార్థులకంటే వీరు హెచ్చు ప్రతిభచూపుతుండేవారనీ తేలింది. కనీసం రెండు టరమ్‌లైనా ఉమెరికాలో చదివి స్వదేశానికి తిరిగి వచ్చిన భారత విద్యార్థుల విషయంలో ఈ పరిశీలన జరిగింది.

హైదరాబాదులో పనిచేసిన తొలి అమెరికన్ వ్యవసాయ నిపుణుల బృందానికి నాయకుడుగా డాక్టర్ ఫిలిఁజర్ ఇండియాలో పనిచేసి వెళ్లారు. భారతీయ విద్యార్థులైన, మరే విదేశ విద్యార్థులైనా మొదట్లో కొత్త వాతావరణం కొత్త ఆచారాలూ అలవాట్లూ బోధనా పద్ధతుల వంటి అశ్చర్యులపర్చి కొంత మందగించి ఉంటారు. మొదట్లో ఉత్సాహం ఒక సమస్యగా ఉంటుంది. అదిగాక ఏరికీలో చాలమంది స్వదేశంలో చదువు మానివేసి చాలా కాలం అయినతరువాత తిరిగి ప్రారంభించిన వారు కొన్ని సందర్భాలలో కాము అమెరికాలో తరచేకోర్సులకు తెలిసి ఉండవలసినవి కొన్ని తెలిసి ఉండకపు అని డాక్టర్ ఫిలిఁజర్ తెలిపారు

రాజకీయ పర్యావలోకనం

నాగా, మిజోప్రాంతాలలో విదేశీయులకుట్రలు

ఏప్రిల్ 20 నుండి 23వ తేదీ లోపల అంటే 72గంటలవ్యవధిలో అస్సాంలో రెండుసార్లు ప్రమాదాలు జరిగాయి. వందమందికిపైబడి చనిపోవడం మూడు వందల మందికిపైగా గాయపడడం జరిగింది. వీటికి ముందు ఫిబ్రవరి 16వ తేదీన కూడా మరో పెద్ద విధ్వంస కాండ జరిగింది. ఇవి పెద్ద సంఘటనలు కావుని ప్రజల దృష్టికి రావడం-పార్లమెంటులో "ఆందోళన - అలజడులకు కారణమైనవాగా పర్వత భూములలో ఎప్పుడు, ఏమి జరుగుతుందోనవే" భయం ప్రవేశపెట్టడం కావడంజరిగింది "తిరిగి ఇట్టి సంఘటనలు జరుగవనే హామీ ఏమివుంది? ఇది నిజంగా ప్రమాదకరితమైన పరిస్థితి" అని రైల్వే మంత్రి శ్రీ యస్ కె. పాటిల్ పార్లమెంటులో చెప్పడం రైల్వే ఉపమంత్రి శ్రీ రామ్ సుభాగ్ సింగ్ విధ్వంసం జరిగిన ప్రాంతములను పరిశీలించి కేంద్రప్రభుత్వమునకు పంపిన టెలిగ్రాములో "ఇదొక స్పష్టమైన-సమర్థించగల నిర్వహించబడిన విధ్వంసక చర్య. ఈ కార్యక్రమంలో వాడబడిన బాంబులు విదేశాలనుండి దిగుమతి అయినవే గాకుండా-చాలా శక్తివంతమైనవి" అని వివరించడం గమనార్హమైన అంశములు. 1965 నవంబరు 29వ తేదీన ఖాన్‌పిరి రైల్వే స్టేషనులో ఒక పానీయపు రైలు పగులగొట్టబడింది. ఆవాటి నుండి-తనాటి వరకూ చిన్నవి-పెద్దవి ఇట్టి సందర్భాలు చర్యలు జరిగిపోతూనే వున్నాయి. 113 సంవత్సరాల రైల్వే చరిత్రలో ఇంత పెద్ద విధ్వంసక చర్యలు ను ఎన్నడు జరుగలేదు ఈ కాన్పరైల్వే మార్గంలో మన్న 444 స్టేషన్లలో కనీసం 48 అయినా అతి ప్రమాదకరమైన ప్రాంతంలో వున్నాయి. ప్రతిరైలుకుముందు పెద్ద "రైలుపరు పరిశీలన" రక్షణ రైలు సైనిక కావలాలే కాకుండా, రైల్వే లైనుకు ఇరువైపులా ఎమర్జన్సీ రోడ్డులు ఎన్నివున్నాకూడా ఇవి జరిగిపోతూ నేవున్నాయంటే. ఈ సంఘటనల వెనుక చక్కటి అండర్ గ్రౌండ్ విధ్వంసక ఉద్యమంవున్నదనేది నిర్వివాదమైన విషయం.

నిజానికి మొత్తం హిమాలయ పరిహద్దులలో, కాశ్మీర్ నుండి-బాగా కొండలవరకూ నడుస్తూన్న సంఘటనాక్రమం-ఇందులో గర్భితమైన స్థానిక రాజకీయ వాతావరణం- విదేశశక్తుల ప్రమేయం వగైరా విషయాలను అవగాహన చేసుకుని, ఈ పరిణామ ఫలితాలు అంచనా వేయటంలో విఫలమవుతున్నామని-ఈ కారణంగా పరిస్థితిని ఎదుర్కొనడానికి తగిన ఆలోచనలను ఊహాపరిధిలోకి తెచ్చుకోలేక పోతున్నారనే విమర్శలో అర్థం లేదనుకోవడం అమాయకత్వం అవుతుంది. ఎంతో లోతుకు వెళ్ళకుండానే గత సంవత్సరం పొడవునా అస్సాం లోయలలో, బాగా-మిజోకొండ ప్రాంతములనుండి వినివించుతున్న వార్తలు అనలు విషయమును అర్థం చేసుకోవానికితగినరీతిపరిస్తాయి.

నాగా భూమిలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన ప్రభుత్వం పని చేస్తోంది కాని దీనికి పోటీగా - తిరుగుబాటు దారుల 'నాగా ఫెడరల్ ప్రభుత్వం' ఒకటి పనిచేస్తూవుంది. ఈ పోటీ ప్రభుత్వానికి గెరిల్లా సైన్యం-ఆధునిక ఆయుధాలు-రహస్య రేడియో వగైరాలు పక్కా ప్రభుత్వానికి ఉండవల్సిన హంగులన్నీ ఉన్నాయి. ఈ పోటీ ప్రభుత్వ ప్రతినిధులతోనే కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు కొనసాగిస్తూ పరిస్థితులను అదుపులో పెట్టి నాగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం జరుపుతూవుంది కాని నాగా భూమి స్వతంత్ర ప్రాంతమనీ అదో స్వతంత్ర దేశంగా గుర్తించబడాలనే కోరికను వారింకా త్యజించలేదు. విచిత్రమైన విషయమేమిటంటే శాంతిసంప్రతింపులుఒకవైపు అరుగుతున్నప్పుడే- నాగా ప్రాంతమంతా విధ్వంసక చర్యలతో ప్రతిధ్వనించసాగింది. దీనికి రాజకీయ పరిశీలకులు రెండు అర్థములు చెప్పసాగారు. తిరుగుబాటుప్రభుత్వంలో అధికారస్థానంలోవున్నవారు ఇండియా ప్రభుత్వంతో రాజీపడేట్టున్నారు. కావున అది చెడగొట్టడానికిగాని, ఒకవేళ రాజీ జరిగినా- ఆ రాజీతో నాగా విప్లవకారులు సంతృప్తిచెందరని-నాగాభూమి సర్వ సంపూర్ణ స్వతంత్రదేశంగా అవతరించేవరకూ ఆయుధాలు దించమనే హెచ్చరికతఉవిధ్వంసక చర్యలనుపెనుకవున్నదని, ఈ వర్గంవిప్లవకారులు అతివాదులు ముఠాకు చెందినవారని, వీరికి వైపాపాకిస్తాన్ మద్దతు వున్నదనేది ఒక బలమైన అభిప్రాయము తిరుగుబాటు ప్రభుత్వ నాయకులు ఒకవైపు శాంతి సంప్రతింపులుజరుపుతూ-వ్యవధిని పంపాదిస్తూ రెండవవైపు-తమ కోర్కెలను కేంద్రప్రభుత్వం సంపూర్ణంగా అంగీకరించకపోతే పరిస్థితులు చేతులు జారిపోతాయని బెదిరించడానికి ఈ అస్త్రాన్నాలను ప్రయోగిస్తున్నారనేది రెండవ అభిప్రాయము రెండు మాపాలక్రిటం జోర్‌హాట్ దగ్గర పోలీసులు ఒక జీపువట్టుకున్నారు. ఆ జీపులో తిరుగుబాటు ప్రభుత్వ వ్యవసాయమంత్రి బ్రిగేడియర్ తదివరులు చాలా శక్తివంతమైన ఆయుధాలతోసహా, ఒక మ్యాపుతోకూడా పట్టుబడ్డారు. ఆ మ్యాప్‌లో నేడు శత్రువు విధ్వంసం చెయ్యబడిన ప్రాంతములు గుర్తుపెట్టి ఉండడమే గాకుండా, ఏడు రహదారులను ఎచ్చట ధ్వంసం చెయ్యాలో వివరించు తున్న డాక్యుమెంటు కూడా లభ్యమైంది కాని పోలీసులు డ్రైవర్ మహాతిమే అరెస్టు చేసి మిగిలిన వారిని వొదిలి వేశారు.

పైవారి విదేశాంగ మంత్రి చెన్ యీ పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో యిద్దరూ కలసి ఏప్రిల్ రెండవవారంలో తూర్పుపాకిస్తాన్ ముఖ్య పట్టణం ఢాకా రావడం, బాగా తిరుగుబాటు వర్గాల తరపున ఒక ప్రతినిధివర్గంవారిని కలుసుకునిమరీర్గసంభాషణలుసాగించడం దీని తదనంతరం-"వీరోచిత బాగాపర్వత పుత్రులుస్వాతంత్ర్యంకొరకై సాగిస్తూన్న పోరాటమునకు మా అండవున్నది వారి త్యాగమునకు మా తోడేలు" అని పిండి-

జి. సి. కొండయ్య.

(ఎం యల్, ఏ.)

పెకింగ్ రేడియోలు పలకడం గమనార్హం. తూర్పుప్రమాదారంలో నాగా భూమికి చేరువలోనేవున్న మిజోకొండ ప్రాంతముల వివరాలను కూడా పరిశీలించవచ్చును: "మిజోకేవలవ్ ఫ్రంట్" అనే తిరుగుబాటు దారుల సంఘం "మిజోరం" అంటే సంపూర్ణ స్వాతంత్ర్యమును కోరుతోంది. దీని కొరకు సాయుధ గెరిల్లాయుద్ధ ప్రారంభించింది చాలాకాలంగా రహస్య సైన్యమును నిర్మిస్తున్నారని. వీరికి రేడియోసహకారం వుండడం రహస్యమేమీ కాదని విషయజ్ఞులకు తెలుసు. వీరి రేడియో కేంద్రం తూర్పు పాకిస్తాన్‌లో వుంది తుదకు ఈ తిరుగుబాటు దారుల చేతులలోపడిన భారత ప్రభుత్వ అధికారులను పాకిస్తాన్‌లో నిర్బంధించారు. ఈ తిరుగుబాటు ముఠాకు సైనికదాని మిత్రదేశాలన్నిటితోనూ సంబంధం వున్నదని వారి దగ్గర బయల్పడిన రికార్డుల వలన స్పష్టమైంది. భారత ప్రభుత్వ గూఢచారి శాఖ సమాచారం వల్లనేగాకుండా తిరుగుబాటు దారుల దగ్గర దొరికిన ఒక డాక్యుమెంటులో 'మిజో జాతి మొదటనుండి ప్రత్యేకమైనజాతి కాని స్వతంత్ర జాతి భారతదేశం క్రింద కాని, మరెవ్వరి క్రింద కాని ఈ జాతి కానివగా ప్రతికి ఎదుగదు కావున స్వాతంత్ర్యం కొరకు సాగే మా మహా విప్లవానికి తోడ్పడమని ప్రపంచంలోని అన్ని స్వాతంత్ర్య కాముక దేశాలను అభ్యర్థిస్తున్నాము" అని వుంది.

ఏప్రిల్ రెండవవారంలో ఢాకాలోనూ, అంతకుముందు కరాచీ-రావల్పిండిలోనూ - కాశ్మీర్ వివాదంపై వాదుల నుండి-కలకత్తావరకూ హిమాలయ పరిహద్దులలో నివసించే కొండజాతులలో అసంతృప్తి జీవులను రాజకీయ తిరుగుబాటుదారులను మిజో-నాగా విధ్వంసకులనే కాకుండా, సిక్కిం భూటాన్‌లలోఅసంతృప్తి వర్గాలప్రతినిధులతో రహస్య సంప్రదింపులుసాగించినట్లు కిళ్వాన నియ పరాల ద్వారా వెల్లడవుతోంది చాలాకాలంగా పైకాక అభిప్రాయమును ప్రచారంలో వుంచింది "హిమాలయ జాతులన్నీ "మంగోలాయిడ్" జాతులని, భారత దేశానికి సంబంధంలేని స్వతంత్రజాతులని. హిమాలయపర్వతాల స్వతంత్రసమైక్య రాజ్యకూటమిని నిర్మించాలి" అనే నినాదం లేవనెత్తారు నాగా-మిజోతిరుగుబాటు దారులు ఏదయితే చెప్పున్నారో-ఆ అభిప్రాయ అర్థమే పైకా ప్రకటన సారాంశంగా కన్పిస్తుంది. పైకా-పాకిస్తాన్ స్నేహం, సరిహద్దులలో పైకా-హిమాలయాల నడిబొడ్డున మార్పు పాకిస్తాన్ వుండడం, ఈ ప్రాంతముల చుట్టూ మిజో - నాగా జాతుల తిరుగుబాట్లు-కాశ్మీర్‌లో కల్లోలానికి ప్రయత్నాలు.సిక్కిం - భూటాన్ - నేపాల్ మంచుకొండల చాటున జరిగే ఆలోచనలు మొత్తం నమ్మకించినప్పుడు "హిమగిరిలోయలు మరొక వియత్నాం కానున్నదా?" అనే అనుమానం బహాటంగా కలుగుతున్నది.

నగరంలో విద్యుచ్ఛక్తి తీగెల ఫ్యాక్టరీ స్థాపనకు అనుమతి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 3

హైదరాబాదులోని గంగప్పకేబిల్స్ లిమిటెడ్ వారికి పనత్‌నగర్ లో విద్యుచ్ఛక్తి తీగెల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం లైసెన్సు జారీ చేసినది ఈ ఫ్యాక్టరీలోఏటా 3వందలటన్నుల రాగి తీగెలు ఎనామెల్డ్ తీగెలుఉత్పత్తి చేస్తారు.

తెల్కపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

జాగర్ కర్నూలు మే 4

జాగర్ కర్నూల్ పంచాయతీసమితిలోని తెల్కపల్లి గ్రామములో ఇటీవల జరిగిన ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవమునకు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ నాగేశ్వరరావుఅధ్యక్షత వహించారు సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తు నిర్వహణ ప్రాథమిక విద్య విస్తరణలో గ్రామస్థులతగు శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల భవన నిర్మాణ విషయం ప్రస్తావిస్తూ ప్రజలు విరాళములు ఇచ్చిన పక్షంలో సమితి అధ్వర్యమున భవనం నిర్మిస్తామని హామీయిచ్చారు. గ్రామములో ముఖ్యంగా సమాజగృహమును బాలవాడి సెంటరు ఏర్పాటుచేయాలని శ్రీ బుచ్చారెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జానకిరాంరెడ్డి పాఠశాల అవసరమును గురించి వివరముగా తెలిపిరి. సభాధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణం విషయంలోను పాఠశాల అభివృద్ధి విషయంలోను సర్వశక్తుల సహాయముచేయగలనని హామీ ఇచ్చారు. ఈ సమావేశములో శ్రీ వెంకటరెడ్డి శ్రీ ముత్యాల్ రెడ్డి శ్రీ రత్నముకూడా ఉపన్యసించారు.

శ్రీ రాంరెడ్డి కేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణముతో సమావేశము సమాప్తమైనది.

కారు ప్రమాదంలో ఇద్దరి మరణం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 4

గత బుధవారంనాడు పాయంత్రం బోధన్ మండ ఇక్కడికి వస్తున్న ఒక జీపుకారు ఇక్కడికి 6మైళ్ళ దూరంలో జానకంపేట గ్రామంవద్ద బోల్తాపడినందున ఈ జీప్ కారులో ప్రయాణం చేస్తున్న మొత్తం 9 మంది తీవ్రంగా గాయపడినారు. గాయపడిన వ్యక్తులను చికిత్సకై నిజామాబాద్ ఆస్పత్రిలో చేర్చారు వీరిలో ఇద్దరు అస్వస్థతలో మరణించారు. మిగతా వారు గురు ఇంకా చికిత్స పొందుతున్నారు.

జనవాణి

ధరల పెరుగుదలను అరికట్టాలి

అర్యా,

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు జీతాలలో పెరుగుదలము దానవామమైన విషయమే ఉద్యోగుల జీతాలు ఏ మాత్రం పెంచుకూ ప్రభుత్వ ప్రకటన వెల్వడక ముందే మార్కెట్టులో ప్రతి వస్తువుల ధరలు ముఖ్యంగా తిండిగింజలు వస్త్రాలు సెలధరలు పెరగిపోయినవి ఇప్పుడు అర్థకూడా పెంచారు ఉద్యోగులకు సిటి - అలవెన్సు కదితరఅలవెన్సులు జరగకుండా పెంచకపోవడంవల్ల మధ్య తరగతి ఉద్యోగుల సర్కువవేతనాల ఉద్యోగుల సిన్నజీవితం దుర్భరముగా తయారైనది

నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టనంచో ఉద్యోగుల వేతనాలు పెంచవలసిన పనేలేదన్న వాదన మరిదేశాని ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి చర్యాగైకొనలేదు. కరువుసృష్టించి ధరలను పెంచుమ వీర ప్రజల పాలిటలో చెల్లాటమాడుతున్న పెద్ద పెట్టుబడిదార్లపై కఠిన చర్యలు తీసుకొనక పేద ప్రజలకు ధర్మబోధలుచేయడం వల్ల ఎట్టి ప్రయోజనం కలుగదు.

బీదప్రజల ఇక్కట్లను మానుషతితో పరిశీలించి ధరలను అదుపులో పెట్టడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

బూర్గుల రాజేశ్వర్ గంగపుత్ర
చేకుల బాబురావ్ గంగపుత్ర
హైదరాబాద్

* * * *

పట్టా మార్పు నిబంధనల సవరణ అవసరం

అర్యా,

జంట నగరాలలోను, పరిసర ప్రాంతములలోను వ్యవసాయ భూములు కొనుక్కున్నవారు పట్టా మార్పిళ్ళ సందర్భంలో చాలా వ్యయం ప్రయాసలకు లోనగుచున్నారు.

1950 సంవత్సరపు ఆంధ్ర టెనెన్సీ యాక్టు 47, 48 సెక్షన్లనుసరించి తహశీల్దారు పర్మిషన్ పొంది భూములు కొని రిజిస్టరు చేయించుకున్నప్పటికీ తిరిగి పట్టా మార్పిడికి చాలా బాధలు పడవలసివచ్చుచున్నది. రిజిస్ట్రేషన్ అయిన తదుపరి పై మదహరించిన టెనెన్సీయాక్టు, సెక్షన్స్ 47, 48 ప్రకారము పర్మిషన్ యిచ్చిన తహశీల్దారుకే మరల పట్టా మార్పిడికి అర్జి దాఖలు చేసుకోవాలి. ఈ అర్జికి ఒక రూపాయి కోర్టు ఫీజు స్టాంపు అంటించాలి. దీనితోపాటు క్రయదస్తావేజు నకలు, తహశీల్దారు ముందు యిచ్చిన పర్మిషన్ ఆఫీసు నకలు మరల పిటిషనుకు ఒక్కొక్క రూపాయి కోర్టు ఫీజు స్టాంపులు అంటించి, ఒక గెజిటెడ్ ఆఫీసరుచే వంతకాలు చేయించి దాఖలు చేయాలి.

ఈ కర్మకాండంతా జరుపుటకు పైతులు తమ అమూల్య కాలాన్ని, ధనాన్ని వినియోగించాల్సి వస్తూంది ఇత క్రమపడిన వెంటనే పట్టామార్పిడి జరిగిపోతుందని నిబ్బరంగా, నిశ్చింతగా కూర్చొనేటానికి వీలు లేదు. గ్రామ పట్వారీ నుండి గిర్దావారీ తహశీల్ ఆఫీసు లాండ్ రికార్డు ఆఫీసు సిబ్బంది వరకు కాసాతనుబట్టి తతాయములు ముట్టజెప్పినగానే పని జరుగుతలేదు.

ఒకసారి తహశీల్దారు పర్మిషన్ పొంది రిజిస్ట్రేషన్ జరిగిన వాటికికూడా పట్టా మార్పిడికి మరల ఇంత కర్మకాండ జరపాలనే ఇట్టి పనికిమాలిన నిబంధనలు లంచగొండి ఉద్యోగులకే ప్రయోజకరంగా ఉన్నవి దీని వలన ప్రజలుపడే బాధలు వర్ణనాతీతం.

పట్టా మార్పిళ్ళు సకాలంలో జరుపకపోవడంవలన రైతులు ప్రభుత్వము నుండి తక్కావి రుణములు, ఎరువులు, బావులకు సబ్సిడీలు వగైరా పొందలేక అధికాహారోత్పత్తి చేయలేకపోతున్నారు.

నిర్కారు జిల్లాలలో సబ్ రిజిస్ట్రారీ ఆఫీసులో రిజిస్టరు జరిగిన వెంటనే పట్టా మార్పిడి యథాతథంగా జరిగిపోతుంది కాని తెలంగాణా ప్రాంతములో పాత పద్ధతులనే కొనసాగించడం చాలా విచారకరం.

కనుక ప్రభుత్వం 1960వ సంవత్సరపు ఆంధ్ర టెనెన్సీయాక్టు. సెక్షన్స్ 47.48 క్రింద తహశీల్దారు వలన పర్మిషన్ పొంది రిజిస్టరు చేయించుకున్న భూములకు పట్టా మార్పిడికి మరల అర్జీ దాఖలుచేసి ఆఫీసులచుట్టూ, తిరగవలసిన పద్ధతిని రద్దు పరచి, నిర్కారుజిల్లాలలో మాదిరి రిజిస్టరుఅయిన తరువాత జరిగే జమాబందిలో విధిగా కొన్నవారిపేర పట్టా మార్పిడి జరుగులాగున తగు చర్యలు తీసుకొన వలసినదిగా కోరుచున్నాను.

జె వి. రావు
హైదరాబాద్

* * * *

శ్రీరామ దేవాలయం జీర్ణ స్థితి

అర్యా,

పాతమల్లేపల్లి జమునాబాయి మఠములోనున్న శ్రీరామ దేవాలయమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎండోమెంటు డిపార్టుమెంటువారు ఆధీనములోనికి తీసికొని సుమారు రెండుసంవత్సరములైనది కాని ఈ దేవాలయము నిత్యోత్సవములు అభివృద్ధిలోనికి రాలేదు. ఈ దేవాలయము నందు పూజలు సరియైన సమయములందు జరగడలేదు. కనీసం శ్రీరామనవమి మహోత్సవమువారైన వెల్లడిచేయి రైతులు సైతం జరగలేదు ఈ దేవాలయానికి ఎదుర

అమెరికా విమానాల దాడిలో వియత్నామ్ పట్టణం ధ్వంసం

మాస్కో మే 4 రాయిటర్

ఉత్తర వియత్నామ్‌లోని పెద్ద పగ్గాలలో ఒకటైన హామ్‌బాన్ పట్టణంపై అమెరికా విమానాలు బాంబులు వేసి పొరనివాసాల ప్రాంతాలను ధ్వంసంచేసినట్టు సోవియట్ పైనిక వార్తా పత్రిక రెడ్ స్టార్ నేడు తెలిపింది.

విమాన దాడి జరిగిన వెంటనే హనోయ్‌లోని అమెరికా విలేకరి ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

ఈ దాడిలో జననష్టం కొంత సంభవించినట్టు ఆ విలేకరి వ్రాశారు. పైనిక ప్రాంతంపైకాని, వారి పరిశ్రమలపైకానీ లేక మామూలు భవనాలపై అమెరికా విమానాలు బాంబులు వేసాయి కూలిపోయిన భవనాల శిథిలాలలో పసిపిల్లలతోసహా అనేకమంది నిజానివాసులు గురియైనారు నగరంలో ప్రతిచోట ఉత్తగ్రామాలు మూలుగులే వినిపించాయి. ఎక్కడ చూసినా ధ్వంసమైన భవనాలే కనిపించాయి. రోడ్లపై రక్తం కనిపించిందని ఆ విలేకరి వ్రాశారు.

గత రెండు మూడు వారాలుగా జనసాంద్రతగల ప్రాంతాలపై అమెరికా బాంబులు వేస్తూ ఉన్నదని ఆ విలేకరి వ్రాశారు.

26 మంది గెరిల్లాల మృతి

సైగాన్: ఇది ఇలా ఉండగా, డాబాంగ్ చులాయ్ స్థావరాల సమీపాన గెరిల్లాలను నిర్మూలించే నిమిత్తం అమెరికా నౌకాదళం నిన్న జరిపిన దాడిలో 26 మంది గెరిల్లాలు మరణించినట్టు పైనిక ప్రతినిధి చెప్పారు.

ఇతర ప్రదేశాలలో కూడా మరి పెక్కు మంది గెరిల్లాలు మృతి చెందినట్టు అమెరికా పైనిక ప్రతినిధి తెలిపారు.

పంజాబ్, హరియానా పార్టీల నాయకుల ఎన్నికల ప్రచారం

చండీగఢ్, మే 4 (యు.ఎన్.ఐ)

పంజాబ్‌లోని రాజకీయ పరిస్థితిని పరిశీలించేనిమిత్తం ఈ నెల 7వ తేదీన విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ చండీగఢ్ వెళ్తున్నారు.

ఇది ఇలాఉండగా, పంజాబ్, హరియానా కాంగ్రెస్ పార్టీలలో వాయకత్వాన్ని సంపాదించడానికి అప్పుడే ప్రచారం ప్రారంభమైంది.

హరియానా కాంగ్రెసుపార్టీ వాయకుని ఎన్నికలో పంజాబ్ పి. సి. సి అధ్యక్షుడు శ్రీ భగవత్ దయాల్ శర్మ పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ రణబీర్ సింగ్, ఇరిగేషన్ మంత్రి మిజార్ రాయ్ పోటీచేయవచ్చునని రాజకీయ వర్గాలవారు అన్నారు.

పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టేఅవకాశం లేకపోలేదని ఈ వర్గాల వారుఅన్నారు.

పాడిఆవుధర 42వేల డాలర్లు

జీక్ విల్, కెనడా, మే 4 (ఎ.పి)

స్థానిక పాడిక్షేత్రానికిచెందిన ఒక ఆవుకు నేడు వేలంపాటలో 42వేల డాలర్లకు విక్రయించారు.

సవరణ

ది 4-5-66న తేదీని ఆంధ్రభూమిలో ప్రచురించబడిన వేలము నోటీసు 1 A 488/ 5 in O.S. 80/59 కు సంబంధించిన ఇండ్ల వేలము 18-5-66 కు బదులు 8-5-66 అని తెలియజేయడమయినది.

ఇప్పుడే రాజీనామాచేసే ఉద్దేశంలేదని జె. వి. ప్రకటన

హైదరాబాద్ మే4 (పిటిఐ)

రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్ష పదవికి వెంటనే రాజీనామా ఇచ్చే ఉద్దేశం తనకులేనట్టు బోర్డుఅధ్యక్షుడు శ్రీ జె. వి. నర్సింగరావు నేడు ఇక్కడ వెల్లడించారు.

జనరల్ ఎన్నికల తేదీలు నిర్ణయమైన తర్వాత ఈవిషయంపై నిర్ణయం గైకొనగలనని ఆయన విలేకరులకు పరిస్థితివిట్టి ఎన్నికలకు ఒకటి రెండువారాలకు ముందుగానాను పదవికిరాజీనామా ఇవ్వడం జరుగుతుందని శ్రీ జె. వి. నర్సింగరావు చెప్పారు.

విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షపదవి కాలపరిమితి వచ్చే మార్చి ఆఖరుకు పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

యం. బి. బి. ఎస్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 4

గత మార్చి ఏప్రిల్ మాసాలలో జరిగిన ఉస్మానియా యం. బి. బి. ఎస్. ఒకటి రెండు ఆఖరు (ఫైనల్) సంవత్సరాల పరీక్షలు బి. డి. ఎస్. ఐ రెండు మూడు భాగాలు సంవత్సరాల పరీక్షల ఫలితాలు రేపు తెదీ (శుక్రవారం)దిన పత్రికలలో ప్రచురిత మవుతాయి.

రైతులకు పంటపై రుణాలు ఇచ్చే పథకం

వచ్చే ఖరీఫ్ పంటల కాలంనుండి అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 4

వచ్చే ఖరీఫ్ పంటల కాలంనుండి పంటలపై రైతులకు రుణాలు ఇచ్చే పథకాన్ని ప్రవేశ పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నట్టు సహకార శాఖమంత్రి శ్రీ తోట రామస్వామి నేడు ఇక్కడ పత్రికాప్రతినిధులకు వెల్లడించారు.

ఈ పథకం అమలుకు అవసరమయ్యే డబ్బు విషయంలో వివరాలను పేర్కొనకుండా పెట్రోల్ కోఆపరేటివ్ బ్యాంకులు ఈ వారం అఖరుకు తమ నివేదికలను ప్రభుత్వానికి అందచేస్తాయని ఆయన తెలిపారు.

రైతులకు ఈ రుణపథకంక్రింద ఇచ్చే అప్పులలో కొంతభాగం ఎరువులు క్రిమిసంహారక ఔషధాల రూపంలో ఇస్తారని ఆయన అన్నారు. ఈ రుణాలను పంటల అమ్మకంతో జోడించే విషయాన్నికూడ పరిశీలిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

పంటల రాబడిని ఆధారం చేసుకొని రైతులకు ఈ రుణాలు యివ్వడం జరుగుతుందని మంత్రి శ్రీ తోట రామస్వామి తెలియచేసారు.

మైసూర్ - మహారాష్ట్ర సరిహద్దులపై చర్చకు ప్రధాని అంగీకారం

బొంబాయి మే 4 (పి. టి. ఐ)

మహారాష్ట్ర మైసూర్ సరిహద్దు వివాదంపై మహారాష్ట్ర శాసనసభలోని అన్ని పార్టీలకు చెందిన ప్రతినిధివర్గంలో చర్చలు జరపడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అంగీకరించినట్టు శ్రీ వి. పి. నాయక్ నేడు ఆకాశవాణిలో తెలిపారు.

పెకింగ్ విధానాలు మారినప్పుడే సమితిలో సభ్యత్వం

అమెరికా వైఖరిపై హంఫ్రీ ప్రకటన

వాషింగ్టన్, మే 4 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితిలో చైనాకు ప్రాతినిధ్యం కల్పించే విషయాన్ని మాటిమాటికానికి ముందు ఆదేశం తన పద్ధతులను మార్చుకుని శాంతికాముక దేశంగా మారవలసిఉన్నదని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నేడు ఒక ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనాకోరిన సంబంధాల విషయంపై అమెరికా తన విధానాన్ని పునః పరిశీలించుకోవాలనే రాబర్ట్ కెన్నెడీ మాటనను ప్రస్తావిస్తూ ఆయన పైవిధంగాఅన్నారు.

నియమావళికి కట్టుబడి ఉండే నిబంధంపై సమితిలో ప్రవేశించడానికిముఖ్యంగా ఉన్నప్పుడూ ఫార్మోసాను తనకు అప్పగించాలనే పట్టుదలను విడిచినప్పుడు సమితిలో చైనాకు తప్పక సభ్యత్వం లభించే అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

సమితి నియమావళిని సవరించాలనే మూడవతోపాటే చైనా తనకు సభ్యత్వాన్ని కోరుతున్నదని ఆయనఅన్నారు

సంగీతవిద్వాంసుడు నాసిర్ మొయినుద్దీన్‌కు పక్షవాతం

బొంబాయి, మే 4 పిటిఐ

ప్రముఖ వాగ్గేయ విద్వాంసుడు శ్రీనాసిర్ మొయినుద్దీన్ డాగర్ సోదరులలో జ్యేష్ఠుడు- పక్షవాతానికి గురియైనారు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స సాగుతున్నది.

చికిత్స ఖర్చులకోసం కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 2వేలుమంజూరుచేసినట్టు తెలిసింది. "ధ్రువదగాయకి"అనే పేరుతో నిశేషంగా జనాదరణ పొందిన రాగానికి తాలిపిరాగా స్వరకల్పనచేసి ప్రాచుర్యంలోకి తీసుకువచ్చినది డాగర్ సోదరులే.

బి. ఇ. డిగ్రీ పరీక్షలు 21న ప్రారంభం

హైదరాబాద్, మే 4

ఇంజినీరింగ్ డిప్లమాహోల్డర్ల కొరకు ఈ నెల 9 నుండి జరుగవలసిన బి. ఇ. డిగ్రీ ఒకటి రెండు, మూడు భాగాల పరీక్షలు 21వ తేదీన వాయిదావేయబడ్డట్టు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ ప్రకటించారు.

బి. ఎస్. సి పరీక్షలు

హైదరాబాద్, మే 4

1966 ఏప్రిల్, మే మాసాలలో నిర్వహించిన బి. ఎస్. సి. [ఓల్డు,స్పెషల్] కోర్సు పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు ఈ నెల 9 న ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్టు పేర్కొంటూ ఉస్మానియాయూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ ప్రకటించారు. ఈ పరీక్షల టైమ్‌టేబుల్ మన కాలేజీ ప్రిన్సిపాల్ వద్ద తీసుకొని వలసిందని ఆయన వారికి తెలియచేసారు.

ఈ నెల6న నార్సింగ్‌లో పశు ప్రదర్శనం

హైదరాబాద్, మే 4

హైదరాబాదుకు 10 మైళ్ళ దూరములో నార్సింగ్ గ్రామములో ఈ నెల 6 వ తేదీ శుక్రవారము రోజున ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము ఆధ్వర్యాన ఒక పశు ప్రదర్శనం ఏర్పాటుచేస్తున్నారు.

అధునిక శాస్త్రపద్ధతుల ప్రకారము పశు సంపదలో శ్రద్ధవహించే తుల ప్రోత్సహించుటయే ఈ పశు ప్రదర్శనముఖ్యోద్దేశము కాబట్టి మంచి ఎదు అవులను దూడలను, మిశ్రమ జాతి పశువులను ఈ ప్రదర్శనము సందర్భంలో చూపి ప్రదర్శించి మంచి బహుమతులు పొందవచ్చును.

పై ప్రదర్శనమునకు శ్రీ పుల్లారెడ్డి అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అధ్యక్షత వహించి బహుమతి ప్రదానంచేస్తారు.

యుద్ధం ఆపేస్తేనే వియత్నామ్‌లో శాంతి

ఐక్యరాజ్యసమితి మే 4 (ఎ పి)

వియత్నామ్‌లో శాంతి సాధనకు అమెరికాయుద్ధం ఆపివేస్తే చాలనిదక్షిణ వియత్నామ్ మాజీప్రధాని శ్రీ నాన్ హాన్ నేడు ఇక్కడ అన్నారు.

అమెరికాలో వెలారోజులపాటు వ్యూహాలు చేసిన అనంతరం పారిస్ వెళ్ళేముందు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు గత 11 సంవత్సరాలుగా ఆయన పారిస్‌లోనే ఉంటున్నారు.

శాంతిసాధనావాళాలపై గత వారం జాపిట్గ్లవ్‌లో అధికారులతో మాట్లాడానని శ్రీ నాన్ హాన్ పేర్కొన్నారు. ఆయన పైవిధంగా అన్నారు.

కమ్యూనిస్టుపార్టీల విలీనీకరణ అసాధ్యం

సుందరయ్య ప్రకటన

పాట్నా మే 4 పిటిఐ)

మౌలికమైన సైద్ధాంతిక విభేదాలు ఉన్న కారణంగా రెండు కమ్యూనిస్టు పార్టీలు విలీనమయ్యే అవకాశంలేదని శ్రీ పి. సుందరయ్య నేడు ఇక్కడ అన్నారు.

అయితే మితవాద కమ్యూనిస్టులకు ఎన్నికల పద్ధతాట్లకు ఇది అంతరాయం కాజాలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీపట్ల మితవాదులు అనుసరిస్తున్న వైఖరినిబట్టి "వారిని అరులు కమ్యూనిస్టులుగా పరిగణించ"నని ఆయన అన్నారు.

ఇంకా 150 మంది అతివాద కమ్యూనిస్టులు నిర్బంధంలో ఉన్నట్టు ఆయన చెప్పారు.

నంబూద్రిపాద్‌పై పశ్చిమ బెంగాల్ అతివాదుల విమర్శ

న్యూఢిల్లీ, మే 4 [పి.టి.ఐ]

శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఉటీవలచేసిన ప్రకటనలపట్ల అతివాద కమ్యూనిస్టుపార్టీ పశ్చిమ బెంగాల్ శాఖ తీవ్ర ఆశ్చర్యంతరం తెలిపింది. శ్రీ నంబూద్రిపాద్ కేంద్ర కమిటీని త్రోసి రాజనిపార్టీ క్రమశిక్షణనుఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది

పార్టీ కేంద్ర కమిటీ ఇంకా చర్చించని అంశాలపై శ్రీ నంబూద్రిపాద్ బహిరంగంగా అభిప్రాయ ప్రకటనచేయడాన్ని విమర్శిస్తున్న పార్టీలేఖ మార్క్సీ మాపారంభంలో సభ్యులకు అందచేయబడింది

పార్టీ పత్రిక "పీపుల్స్ డెమాక్రసీ" జనవరి నాటి సంచికలో శ్రీ నంబూద్రిపాద్ ఒక వ్యాసం వ్రాస్తూ బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థ సిద్ధాంతాన్ని ఖండించినందుకు సోవియట్ యూనియన్‌ను ప్రశంసించారు.

సోవియట్ యూనియన్ సోషలిస్టు ప్రజాస్వామిక దేశమైనదని కూడా ఆయన వ్రాసారు.

పశ్చిమబెంగాల్ రాష్ట్రకమిటీ ప్రతిపాదనను నిర్మిస్తున్న సమయంలో ఇటీవలవరకు పార్టీకార్యదర్శిగా వ్యవహరించినవ్యక్తి ఇట్టి ప్రకటన చేయడం శోచనీయమని పార్టీసభ్యులకు పంపిన లేఖలో ఉంది

"బెంగాల్ బందు" ముందు ఈలేఖ పంపారు.

"బూర్జువా భూస్వామ్య ప్రభుత్వ నాయకుడై "న లాల్ బహాదుర్ శాస్త్రి మృతివట్ల సంతాపం తెలుపుతూ శ్రీ నంబూద్రిపాద్ చేసినప్రకటనపై కూడా పశ్చిమబెంగాల్ అతివాద కమ్యూనిస్టు పార్టీ అభ్యంతరం తెలిపింది

శ్రీశాస్త్రి అమెరికా సామ్రాజ్యవాదుల మాటవిని చైనాతో సంప్రతింపులు జరపనిరాకరించినది శ్రీశాస్త్రి అని లేఖలో పేర్కొన్నారు.

కామ్రేడ్ పి. సుందరం కూడా పరిపక్వత లేని అంతర్జాతీయ ఒత్తిడుల కారణంగా కుదిరినదనికూడా లేఖలో ఉంది.

1967 ఎన్నికలలో అతివాదపార్టీల మధ్య ఎన్నికల ఒప్పందం విషయాన్ని గురించికూడా లేఖలో ప్రస్తావించారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌ను అన్ని ప్రతిపక్షాలలోను కలసి అభ్యర్థిత్వక్రమంతో పేడిక నిర్మించాలని పార్టీ సంకల్పించినట్టు సభ్యులకు వ్రాసిన లేఖలో తెలిపారు.

ఒరిస్సాలోని ఆరు జిల్లాలలో ఘోర కరవు

తక్షణం 12 లక్షల టన్నుల బియ్యం రవాణా చేయాలని ద్వివేదీ అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 4 యు. ఎన్ ఐ)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒరిస్సాలో ఏర్పడిన భయంకర జలమాన్ని కల్పివుచ్చే నీచ ప్రయత్నాలకు పూనుకున్నాయని ప్రభుత్వ చర్యలు కలిగగా ఆరు జిల్లాలలో ఆకలిచావులకు దారితీశాయని లోక్‌సభలో ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదీ నేడిక్కడ అన్నారు.

చాలా మంది విలేఖరులు హోఅరైన పత్రికా గోష్ఠిలో మాటాడుతూ కాలహాండీ, బాలస్‌గిరి ఇంకా ఇతరచాలుగు జిల్లాలలో కనీసం 60 మందైనా ఆకలి బాధతో మరణించారని ఆయనఅన్నారు

శ్రీ కాంతా విహారీ దాస్ అనే పి ఎస్ పి పార్లమెంటు సభ్యుడు ఇటీవల జలమయమైన ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. గత సెప్టెంబరునుండే కరువు ఏర్పడిందని ఆకలి చావులు సంభవిస్తున్నట్టు ఒక కాంగ్రెస్ శాసనసభ్యుడు ప్రకటించిన తరువాత గత మార్చి మాసంలో ప్రభుత్వం కళ్లు తెరిచిందని శ్రీ దాస్ తన పర్యటనానంతరం తెలిపినట్టు శ్రీ ద్వివేదీ చెప్పారు

రాష్ట్ర జనాభాలో మూడోవంతు అనగా 60 లక్షల జనం జలమయమైనట్టు ఉన్నారని ఆయన ప్రకటించారు. ప్రభుత్వం చౌకధరల రేషన్ దుకాణాలు పెట్టినప్పటికి తిండిగింజలు కొనడానికి ప్రజలదగ్గర డబ్బు కూడా లేదని ఆయన అన్నారు ఈ విషయంలో ఒరిస్సా కాంగ్రెస్ వాదులకు ప్రతిపక్షాలకు అభిప్రాయభేదాలు లేవని ఆకలి చావుల విషయంలో మాత్రం కాంగ్రెసువాదులు బహిరంగంగా ప్రకటించకున్నా చాటుకు మాత్రం అంగీకరించుకున్నారని ఆయన అన్నారు.

ఆకలిచావులు సంభవించినట్టు జాయింట్ హరేకృష్ణ మహాతాబ్ ప్రకటనలో ప్రచురించిన పోటోలు వార్తల ఆల్బమ్ మ ఆయన దేశవిదేశాల విలేఖరులకు చూపించారు

పరిస్థితిని గురించి కేంద్రం ప్రభుత్వానికి తెలుపవలెనా అని ప్రశ్నించగా పార్లమెంటులో ఎన్నిపార్లు ఈ విషయాన్ని లేవదీసినప్పటికి ఎందుచేతనో ప్రభుత్వం లక్ష్యపెట్టలేదని 12 లక్షల టన్నుల బియ్యం రాష్ట్రానికి వెంటనే రవాణా చేయాలని స్వయంగా రాష్ట్రప్రభుత్వం కోరినప్పటికి కేంద్రం ఏమీచేయకుండా కూర్చున్నదని శ్రీ ద్వివేదీ ఆరోపించారు

ఈ ఆరు జిల్లాలు సామాన్యంగా మిగులు ప్రాంతంగా ఉండేవని ప్రభుత్వం పాలిత 15 లక్షల టన్నులు ఇక్కడి నుండి తీసుకుపోయేదని ఆయన తెలిపారు.

కాని గత సంవత్సరం పంటలు దెబ్బతిని కొరత ప్రాంతంగా తయారైనవని ఆయన తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే 12 లక్షల టన్నుల బియ్యం ఒరిస్సాకు రవాణాచేసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆయన సూచించారు ఈ సంవత్సరమైనా పంటలు కాపాడటానికి రైతులకు మంచి నీటివాలు రవాణా చేయాలని ఆయన అన్నారు

కాంగ్రెస్ప్రభుత్వ దూరదృష్టితో వ్యవహరించకుండా ఎగుమతులు చేయడం వల్ల ఈ స్థితి ఏర్పడినదని ఆయన అన్నారు

జూమ ప్రాంతాలలో సహాయక పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారని వారు రోజుకు మనిషికి 50 పైసలకంటే అధికంగా ఇవ్వడంలేదని కనీసం 2 రూపాయలైనా గిట్టేటట్టు చూడాలని శ్రీ ద్వివేదీ అన్నారు. పరిస్థితులు ఎంత ఘోరంగా ఉన్నాయంటే హిందువులు కూడా గోమాంసాన్ని భక్షిస్తున్నారని ప్రజా సోషలిస్టు నాయకుడు అన్నారు పిల్లలను అమ్ముకొంటున్నారని, కొన్నిచోట్ల తలిదండ్రులుతమపిల్లలను తిమకు వెళ్ళి అడవులలో వదలివేసిన సంఘటనలుకూడా జరిగాయని ఆయన అన్నారు.

హోటళ్ల పునరుద్ధరణకు ప్రభుత్వ యోచన

మంత్రి రామస్వామి వెలడి

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, మే 4

కొలది సంవత్సరాల క్రితం రద్దు అయిన "హోటళ్ళు" హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం పునరుద్ధరించే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సహకారశాఖ మంత్రి శ్రీ తోటరామస్వామి నేడు ఇక్కడ తెలియజేసారు

హోటళ్ల పునరుద్ధరణ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ పరిశీలనలో ఉన్నట్టు ఆయన వెల్లడించారు

పూర్వ హైదరాబాదు రాష్ట్రంలో సహకార సంస్థ నడుపుతున్నట్టు అయిల్ ఇంజను ఎరువుల సరఫరా కేంద్రాలద్వారా రైతులకు పంపిణీ చేస్తు దేని ఉంచే గ్రామాలలో నాలుగైదు మూడు వరుసల తెలంగాణా ప్రాంతంలో ఉండేవి.

హైదరాబాదు వ్యవసాయ సహకార సంఘానికి (హోటళ్ల రెండిన 2700 యకరాల భూమిని ఖరీదుచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సహకార శాఖ మంత్రి శ్రీ రామస్వామి వివేకరులకు వెల్లడించారు.

హోటళ్ళు సంబంధించిన ఈ భూమి నగర శివార్లలో ఉన్నదనీ, ఇది 40 లక్షల రూపాయల విలువ చేస్తుందని మంత్రి అన్నారు. హైదరాబాదు వ్యవసాయ సహకార ప్రభుత్వానికి 27లక్షల రూపాయల మేరకు రుణపడి ఉన్నట్టు ఆయన చెప్పారు.

ఆహార కార్పొరేషన్ ఉద్యోగులు 400 మంది నిరాహార దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, మే 4

ఆహార కార్పొరేషన్ హైదరాబాద్ శాఖకు చెందిన 400 మంది ఉద్యోగులు నేడు లాంఛన ప్రాయంగా సామూహిక నిరాహార దీక్ష ఒకరోజు ఉద్యోగాలకు భద్రతకల్పించాలని నినాదాలు పెట్టుకున్న అత్యవసర పట్ల కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ సహకారాన్ని పైఖరికి నిరసనగా కార్పొరేషన్ ఉద్యోగులు ఈ తర్వాత గైకొన్నారు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అభ్యర్థనల సాధనకై నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఉద్యోగ భద్రత, సర్వీసు కొనసాగింపు ఆహారశాఖ డైరెక్టరు కార్యాలయాన్ని కార్పొరేషన్‌లో విలీన మొనర్చడం, ఇతర కార్యాలయాలనుండి నియోగించిన వారిని, నేరుగా నియమించిన వారిని కార్పొరేషన్ నుండి వంపివేయడం ఉద్యోగులు కోరుతున్న కోర్కెలు

నిరవధిక దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు నేడు మామూలుగా అధికారులు కేటాయించిన పనులు చేసారు. ఆహార కార్పొరేషన్ కార్యాలయాలకు సరఫరా జరగకుండా ఈ దీక్ష కొనసాగింపు జరిగింది.

ప్రతిపక్షాల మధ్య ఎన్నికల ఒప్పందానికి లచ్చన్న విముఖత

హైదరాబాద్, మే 4 (ఎ. ఎన్. ఎన్)

వివిధ ప్రతిపక్షాల సిద్ధాంతాలలోమాసూత్రాల కార్యక్రమాలు భేదిస్తున్న కారణంగా అధికారం నుండి కాంగ్రెస్‌ను కూలదోయడానికి ప్రతిపక్షాలు సమష్టి కార్యక్రమాన్ని రూపొందించుకోవడం సాధ్యంకాదని స్వతంత్రపార్టీ భావిస్తున్నట్టు రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న తెలిపారు.

రామన్న జనరల్ ఎన్నికలలో ప్రతిపక్షాల ఐక్యసంఘటన ఏర్పాటుపై శ్రీ తెన్నెటి చేసిన మాదనకు సమాధానంగా వ్రాసిన లేఖలో శ్రీ లచ్చన్న పైవిధంగా తెలిపారు.

అయితే తమ పార్టీకి బాగా బలం ఉన్న నియోజక వర్గాలలోనే తమ పార్టీ పోటీ చేస్తుందని తద్వారా మిగతా నియోజకవర్గాలలో ప్రతి పక్షాల మధ్య పోటీ లేకుండా నివారిస్తుందని పేర్కొంటూ ఇతర ప్రతి పక్షాలుకూడా అదే విధాన్ని అవలంబించేట్టు చూడవలసినదిగా శ్రీ తెన్నేటిని శ్రీ లచ్చన్న అభ్యర్థించారు.

వాల్టాస్ సిబ్బంది సమ్మె విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 5

కార్మికుల కరువుభత్యం జీతాలు స్కేళ్ళను సవరించాలని. ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతూ రెండు రోజులుగా సమ్మె చేస్తున్న సికిందరాబాదులోని వాల్టాస్ సంస్థ ఉద్యోగులు తమ ఆందోళనను విరమించి రేపటి నుండి పనిలో ప్రవేశించడానికి నిశ్చయించారు.

వాల్టాస్ సంస్థ యాజమాన్యం రాజీ చర్చలు జరపడానికి అంగీకరించిన ఫలితంగా సంస్థ ఉద్యోగులు ఈ నిర్ణయం గైకొన్నారు.

వాల్టాస్ సంస్థ నగరశాఖ ఉద్యోగుల జీతాల స్కేళ్లను ఇతర ప్రాంతాలలోని శాఖల సిబ్బంది వేతనాల స్కేళ్లతో పోల్చిచూస్తే ఎంతో వ్యత్యాసం కనపడుతుందనీ ఈ వ్యత్యాసంకన్న చెదరకొట్టే స్థితిలో ఉన్నదని ఉద్యోగుల ప్రతినిధి ఒకరు వెల్లడించారు. వాల్టాస్ సంస్థ సిబ్బంది సమస్యలు సానుకూలంగా పరిష్కారం కాగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కొత్త కంప్యూటర్ యంత్రం

లండన్, మే 3

డిజిటల్ కంప్యూటర్లు పనిచేసే మార్గాలను విద్యార్థులకు నేర్పడానికి ఉపయోగపడే లాజిక్ ట్యూటర్ యంత్రాన్ని న్యూఆజిల్ అపాన్ టైన్‌లోని సిస్టమ్స్ కంప్యూటర్ లిమిటెడ్ తయారు చేసినది ఈ యంత్రాన్ని ఒక చోటునుంచి మరొకచోటుకు సులభంగా తీసుకువెళ్ళవచ్చు. ఒకే ఒక యంత్రంతో ఎంతమంది విద్యార్థులకైనా నేర్పవచ్చు. బరువు 20 పౌన్లు మాత్రమే మేజాలపై మీద పెట్టి పని చేయించవచ్చు 230 వోల్ట్స్ విద్యుచ్ఛక్తితోనే యీయంత్రం చేత పనిచేయించవచ్చు.

16న పార్లమెంటరీ పార్టీకార్యవర్గ ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 4 (యు.ఎన్ ఐ)

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహకవర్గ కార్యవర్గ ఎన్నికలు ఈనెల 16వ తేదీన జరగాలని నిర్ణయించారు.

ఇద్దరు ఉపాధ్యక్షులను, ముగ్గురు ప్రధాన కార్యదర్శులను, ఒక కోశాధికారిని పార్టీ సభ్యులు ఎన్నుకోవలసి ఉన్నది. లోక్‌సభనుండి 16 మందిని రాజ్యసభ నుండి ఎనిమిదనికూడ కార్యవర్గానికి ఎన్నుకోవలసున్నది

నామినేషన్ల దాఖలు చేయడానికి ఈ నెల 12వ తేదీ వరకూ గడువు నిర్ణయించారు.

ఉపసంహరణకు 14వ తేదీవరకూగడువు ఉన్నది.

శ్రీయుతులు మధ్యాహ్నం శోగీందర్ సింగ్, శ్రీమతి సందినేశతవతితో కూడిన ఒక ఉపసంఘాన్ని ఎన్నికలనిర్వహణకు నియమించారు.

మీరు తప్పకుండా ఆశ్చర్యం పొందుతారు

ఎందుకు

అవును ఎత్తైరాలుగా పరిమల బలహీనత తదితర సుఖవ్యాధులతో మీరు బాధపడుతూనే ఉన్నారా? అయితే వెంటనే ప్రఖ్యాతి గాంచిన డాక్టర్ రాజపుత్ గారితో సంప్రదించండి. మందు వినిచిన రెండవ మొదటి రోజునే మీకు గుణము కల్గును.

వేడే సంప్రదించండి

సమయ ఉదయం 8-00 నుండి సా॥ 8-00 గంటల వరకు

ఆదివార, కూడా డిస్పెన్సరీ తెరచిఉంచబడును

జగజీత్ డిస్పెన్సరీ

గాంధీజీ విగ్రహమునకు దగ్గరగా దర్గా యూసుఫైయన్ వెనుక మ్యూ జగాపురా రోడ్, హైదరాబాద్ -ఆం.ప్ర.

(SAP)

15వ వారం

అన్నపూర్ణాలో

దీపక్

హైదరాబాద్

8 ఆటలు: 2-00 5-45 9-30

రోజ్ కరీంనగర్ ప్రభాత్ ఖమ్మం

కొత్తగా వచ్చాయి!

• కోటింగులు • దోవి • పాప్లిన్లు • చీరలు

• టెరికాటన్ • టాపెస్ట్రి—ఇంకా అనేక రకాలలో.

మఫత్‌లాల్ గ్రూపు మిల్లువస్త్రాలు

ఒకసారివచ్చి చూడండి

ఫెయిర్ ప్రైస్ క్లాత్ స్టోర్స్

అప్రూవ్ డ్ రీటేలర్స్

ఎగ్జామినర్‌స్కూలు ఎదుట, అబిడ్‌రోడ్ - హైదరాబాద్, ఫోన్: 35361

మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్, ఫోన్: 75158

(Vistas)

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పణ

విజయవిముడేశ్వరి పిక్చర్స్ వారి

నవరాత్రి

జ్ఞానపీఠ సుబ్బారావు కళ్ళకుంటి రామారావు

బసంత్ హైదరాబాద్ **అలంకార్** సికిందరాబాద్ **రామా** వరంగల్

రోజు 3 ఆటలు: 2.30. 6-00. 9.30 -నవయుగ

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45సంవత్సరములఅనుభవముగలభారత దేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డాక్టర్ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లు గాని సుఖవ్యాధిగ్రస్తులగువారు డాక్టరుగారినిసంప్రదించిమొదటిదిన పేషంటు క్రొత్త యౌషధము పొందండి డాక్టరుగారు అతల రోగులను బాగు చేసివారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము:- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేకా, మీకు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్న యెడల, మూత్రము యొక్క వేగమైన, పైత్రి, దమ్ము, వివిధమైన మీకు సంతోషము లేకుండ బాగుగా చేయబడును. కరములు

వియత్నామ్‌పై కెనడా ప్రతిపాదనకు పెకింగ్ నిరాకరణ

పెకింగ్, మే 4 (రాయిటర్)

వియత్నామ్‌లో యుద్ధ విరమణకు గాను కెనడా ప్రధాని డియర్డన్ చేసిన ప్రతిపాదనను చైనా నేడు తోసిపుచ్చింది. డియర్డన్ ప్రతిపాదన కూడా వెనుకటి అమెరికన్ తుగడవంటిదేనని చైనా వ్యాఖ్యానించింది. "నిజానికి ఇది వ్యాఖ్యానించదగిన విషయం కూడా కాదు" అని పెకింగ్‌లో ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

వియత్నామ్‌లో తక్షణ యుద్ధ విరమణకుగాను, చర్చలు కొనసాగుతుండగా అంతర్జాతీయ అమెరికన్ ఉత్తర వియత్నామ్ పై దాడుల ఉపసంహరణ జరగాలని కెనడా ప్రధాని డియర్డన్ మొన్న సూచించారు.

యుద్ధవిరమణకార్యక్రమం అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘం ఆధ్వర్యాన జరగాలని కూడా కెనడా ప్రతిపాదించినది.

బోధన్ సెక్టార్ ఉపాధ్యాయ సంఘం ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 4

పాఠశాలలలో క్రింది తరగతులలో ప్రభుత్వ పరీక్షలు నిర్వహించడం ఎంత మాత్రం వాంఛనీయంకాదని కాకతీయ మండలి పట్టభద్రుడు శ్రీ వి. పి. రామబాబాజీ అన్నారు.

ఇటీవల బాన్సర్ పట్టణంలో జరిగిన బోధన్ సెక్టార్ ఉపాధ్యాయ సంఘానికి ప్రారంభోత్సవం జరిపి ఆయన పైవిధంగా అన్నారు.

క్రింది తరగతులలో పిల్లవాడు వయస్సు కేవలం బాలబాలికలు ఉత్తీర్ణులవాలనుకుంటారు. వారి మనసు విశాలమైపోతుందని వారి భావిజీవితానికి పునాదివేసి జరుగుతుందని ఆయన అన్నారు.

ఉపాధ్యాయుని బోధనా పద్ధతి ప్రత్యేకంగా ఉండాలని ఉపాధ్యాయులు పాఠశాలలను పెంచుకోగలిగితే తప్పక ఉపయోగకరమైన నిర్వహించగలరని ఆయన అన్నారు.

యేడపల్లి వ్యవసాయక సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ యం. శ్రీనివాసరావు తొలిసభకు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ కొండల్‌రావు పట్టణశాఖ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు కూడా ఈ సభలో ప్రసంగించారు.

విమానాలద్వారా క్రిమి సంహారక మందుల ప్రయోగం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 4

మక్కర్ నగర్ నిజామాబాద్ సెక్టార్ ఫ్యాక్టరీ ఫార్మాతలో తగుళ్లకు, గురివెయ్యని తెలుకు పూలాలపై అంటెలరేపకెడి మందు విమానంద్వారా క్రిమిసంహారక మందులు చల్లడం జరుగుతుందనిఫ్యాక్టరీ ఫ్యాక్టరీ అధికారి శ్రీ పార్థసారథి తెలియ చేశారు.

...విమాన ... పి పోరమ్ నుండి జయప్రదమైనదని వారావు 15 వందల ఎకరాల తెలుకు పూలాలపై మందులు చల్లుతారని తెలంగాణా ప్రాంతంలో ఈ విధంగా విమానద్వారా క్రిమి సంహారక మందులు చల్లడం ఇదే ప్రథమమని అయన తెలియ చేశారు.

అమెరికా గూఢచారి సంస్థ చర్యలపై లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 4 (పి. టి. ఐ)

అమ్మాస్త్రాల తయారులో భారత దేశాలకిగల శక్తిని గురించి అమెరికా గూఢాచారి సంస్థ దర్యాప్తు జరుపుతున్నట్టు వచ్చిన వార్తపై ప్రశ్న ప్రవేశపెట్టిన కాల అనెన్నన్ తీర్మానానికి అనుమతి నిరాకరించడంపట్ల శ్రీమతి లేడు చక్రవర్తి నిన్న లోక్ సభలో నిరసన తెలిపారు.

ఇటువంటి ముఖ్యమైన విషయాలకు సంబంధించిన తీర్మానాలనుకూడా పరిశీలనకు స్వీకరించకుండా అప్పటి కప్పుడే నిరాకరించడానికి కారణమేమిటో తనకు అర్థంకావడం లేదని ఆమె అన్నారు.

నోటీసు లేకుండా ఇటువంటి సమస్యలను ప్రస్తావించరాదని పేర్కొంటూ ఇటువంటి విషయాల ప్రస్తావనకు అధి పత్తికాదని స్పీకరు అన్నారు

అయితే ఈ విషయాన్ని పునఃపరిశీలించడానికి సంసిద్ధంగా ఉన్నట్టు అయన తెలిపారు.

అటువంటి ముఖ్యమైన విషయాలపై కూడా తీర్మానాలను పరిశీలనకు స్వీకరించకుండా నిరాకరించే పద్ధతిపట్ల శ్రీ గౌస్ పట్యుడు శ్రీ భగవత్ ఝా ఆజాద్ కూడా తమ వ్యతిరేకత తెలిపారు.

ఆ విషయం తనకు ప్రాణ పూర్వకంగా ఇమ్మని సభ్యుణ్ణి స్పీకర్ కోరారు.

ఎగ్జిబిషన్ ఆదాయం గర్ల్స్ స్కూల్ భవన్ నిర్మాణానికి విరాళం

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 4

నిజామాబాద్ పారిశ్రామిక ప్రదర్శన నిర్వాహక కమిటీ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. జిల్లా కలెక్టర్ శ్రీ యస్. యస్. రాఘవన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మురుస్వామి పట్టణ మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నాగభూషణరావు వాణిజ్య పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాధాకృష్ణమూర్తి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిర్వాహక కమిటీ కోశాధికారి శ్రీ యం. సింహాచలం సమర్పించిన ఆదాయ వ్యయాల నివేదికను సమావేశం ఆమోదించినది.

పారిశ్రామిక ప్రదర్శన నిర్వాహణ ద్వారా 9 వేల రూపాయల లాభం వచ్చినదని ప్రదర్శన నిర్వాహకకమిటి కార్యదర్శి శ్రీ నాగభూషణరావు తెలియ చేశారు

ఈ మొత్తాన్ని బాలికల పాఠశాల భవన నిర్మాణానికి విరాళంగా ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ శ్రీ యం. యస్. రాఘవన్ ప్రకటించారు

వచ్చే సంవత్సరంలో పారిశ్రామిక ప్రదర్శనాన్ని నగరంలో ప్రారంభించిన పక్షంలో రెట్టింపు లాభం రావచ్చని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేసారు.

ప్రపంచశాంతిసంరక్షణకు సమిష్టి కృషి

యూరప్ దేశాలకు ఉ థాంట్ విజ్ఞప్తి

స్టాక్‌హోల్మ్, మే 4 (రాయిటర్)

అణ్యస్త్రాల సమితి. యూరప్ రాజ్యాల మండలి తదితర ప్రాంతీయ సంస్థలు ప్రపంచ శాంతి రక్షణకు కలసి పట్టుగా కృషి చేయాలని సమితి సెక్రెటరీ జనరల్ ఉ థాంట్ అన్నారు.

వివిధ రంగాలలో కృషి చేయడానికి కలుగొన్న ప్రాంతీయ సంస్థలు అణ్యస్త్రాల సమితికి ఎట్టి పోటీ లేనివి పైగా అణ్యస్త్ర సమితి కృషికి ఈ సంస్థలు తోడ్పడుతున్నాయని ఆయన అన్నారు.

పశ్చిమదేశాలలో వివిధ దేశాలమధ్యగల సంబంధాలలో వర్ణనాతంగల ఉద్రిక్తతకు వివిధ రాజకీయ సిద్ధాంతాలు విధానాల మధ్య పోటీ ఆర్థిక వ్యత్యాసాలు వలన సమస్యలు జాతి విచక్షణ మొదలైనవి మే కారణమని ఆయన అన్నారు.

యూరప్ దేశాల మండలి సభా సదస్సు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉ థాంట్ పై విధంగా అన్నారు.

ఆకాశవాణి

శుక్రవారం 6-5-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ 740 కిలోసైకిళ్లు

ఉ 6-00 సుప్రభాతం భక్తిరంజని 6-10 భక్తిరంజని 6-40 అంగ్లములో వార్తలు 6-45 మూకముఖాలకు 6-50 వార్తాగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7-40 విరామ సంగీతం 7-45 సంగీతం 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎస్. పి దేశపాండే ఖయాల్ 9-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడమండి రిలే) 1-00 పనికిరాని (విజయవాడమండి రిలే) 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన, సుగం సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ప్రాదేశిక్ సంగీత్ 2-30 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 దేశభక్తిక గేయాలు 6-00 పద్యవర్ణనం 6-00 అంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపటి మార్కెట్) 6-00 అంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-25 విస్తృతాంశ: 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 జయదేవ 7-45 వి అంజయ్య కవి శ్రీరామశర్మ వయొలిన్; ఎస్. వెంకటరమణ; మృదంగం 9-00 అంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 విజయవాడ వలె 10-00 ఎస్. పి దేశపాండే ఖయాల్ 10-30 అంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

383.3 మీ 900 కిలోసైకిళ్లు

విశాఖపట్నం

328.6 మీ 920 కిలోసైకిళ్లు

సా 5-30 నుండి రా 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ 6-00 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

3-00 హైదరాబాదు ఎ వలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానమధ 2-20 రాధ. జయలక్ష్మి 2-30 హైదరాబాద్ ఎవలె 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాద్ ఎవలె 9-30 హైదరాబాద్ ఎవలె 10-30 వాతావరణమీ తదితరగణమన.

ప్రసార సమాప్తి.

విజయవాడ

337.1 మీ 840 కిలోసైకిళ్లు

ఉ 6-00 సుప్రభాతం. ఈ లో దయం. ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని: (హైదరాబాద్ మండి రిలే) 6-40 అంగ్లములో వార్తలు 6-45 మూకముఖాలకు 6-50 వార్తాగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7-40 మబద్ధ సంగీత్ 8-00 అంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 పనికిరాని 1-30 అంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-0. వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 6-00 అంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 విస్తృతాంశ: 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 జయభైరవి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సంగీత కచేరి (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 9-00 అంగములో వార్తలు 9-30 "ఆనందభాగ్ బాగ్ స్వరాజ్య" 10-10 పి. పద్మావతి కేశవరావు: వయొలిన్ 10-30 అంగములో వార్తలు 10-35 ప్రసార సమాప్తి. అనగణమన

మలేసియాతో వివాద విరమణకు జకార్తా సంసిద్ధత

సింగపూర్, మే 4. ఏ యస్ పి

మలేసియాతో సంఘర్షణను విలయించుకుంటత్వరలో విరమించుకోవాలని తాము వాంఛిస్తున్నామని ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ అదమ్ మాలిక్ నేడు పునరుద్ఘాటించారు.

జాంగ్ కాకులో విలిప్పీన్స్ విదేశాంగ మంత్రి నార్సిసో రామోస్‌తో చర్చలు ముగించుకొని స్వదేశ తిరిగి వెళుతున్న తర్వాత పత్రికా విలేకరుల "గోష్ఠిలో" పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారని జకార్తా రేడియో ప్రకటించింది.

మలేసియా ఒప్పందం ప్రాతిపదికపై ఈ సంఘర్షణను విరమించుకోవాలని ఇండోనేసియా వాంఛిస్తున్నదని ఈ విషయంలో మలేసియా పైఖరి కూడా అనుకూలంగానే ఉన్నదని డాక్టర్ అదమ్‌మాలిక్ అన్నారు.

విలిప్పీన్స్ ప్రభుత్వం సబాయానికి పూనుకు వేసేటంలో మలేసియాతో తిరిగి దౌత్య సంబంధాలు వెలకట్టుకోవడం విషయంలో తన దేశానికి ఎటి అభ్యంతరం లేదని ఇండోనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ అదమ్‌మాలిక్ అన్నారు

సింగపూర్ ప్రభుత్వాన్ని సుస్థిరంగా ఉంచి నిర్మించుకోవాలని, సింగపూర్ లో బ్రిటిష్ సైనిక స్థావరాల విషయంలో తమకు పూర్వంఉన్న ఆందోళన ఇప్పుడు లేదని ఆయన అన్నారు

ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కూర్పులు రానిదే ఇండోనేసియా తిరిగి ఈ సంస్థలో సభ్యత్వాన్ని స్వీకరించదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సమావేశాలు

న్యూఢిల్లీ, మే4 (పి. టి. ఐ)

మితవాద కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సమావేశం వచ్చే జూన్ 8 నుండి 9 వతేదీన హైదరాబాదులో జరుగుతుంది. జాతీయ మండలి సమావేశానికి ముందే కేంద్ర సమ సమావేశం జరుగుతుంది.

రాజకీయ పరిణామాలను గురించి వచ్చే ఎన్నికలలో అనుసరించదగు విధానాన్ని గురించి సోవియట్ పార్టీతో జరిపిన చర్చల వివరాలను గురించి ఈ సమావేశంలో పరిశీలిస్తారు

ఇటీవల సోవియట్ యూనియన్‌కు వెళ్ళిన పార్టీ నాయకుడు శ్రీ డాంగే మధ్యలోనే తిరిగి వచ్చారు. మిగతా ప్రతినిధివర్గ సభ్యులు ఇంకా కొద్దిరోజులు వస్తారు.

చైనాతో సంబంధాల పునఃపరిశీలన

అమెరికా ప్రభుత్వానికి కెన్నెడి సోదరుని సూచన

వాషింగ్టన్, మే 4 (రాయిటర్)

చైనాతో అమెరికా సంబంధాలను గురించి సమగ్రంగా పునఃపరిశీలన జరగాలని సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడి నిన్న సూచించారు.

సెనెట్‌లోని ఉభయ పక్షాలకు చెందిన ప్రముఖ సభ్యులు కొందరు ఎడ్వర్డ్ మాట్లాడినదు బలపరిచారు. విదేశాంగశాఖవారు మట్టుకు ముభావంగా మౌనవహించారని వ్యక్తి పరిచారు.

చైనాతో వైరుధ్యాలను తొలగించే విధముగా పరిశీలన జరిపి, తగు సూచనలు చేయడానికిగాను ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని సెనెటర్ కెన్నెడి సూచించారు.

(సెనెటర్ కెన్నెడి ప్రెసిడెంట్ కెన్నెడి కనిష్ఠ సోదరుడు.)

దేశం అంతటికి పరిచితుడూ, ప్రముఖుడూ అయిన వ్యక్తిని ఈ కమిషన్‌కు అధ్యక్షుడుగా నియమించాలని సెనెటర్ కోరారు.

సెనెట్‌లోని డెమోక్రటిక్ పక్షం నాయకుడు మైక్ మాన్స్ ఫీల్డ్ న్యూయార్క్ ప్రతినిధి. లిబరల్ రిపబ్లికన్ పక్షనాయకుడు అయిన జాకబ్ జవిట్స్ కూడా సెనెటర్ కెన్నెడి సూచనను బలపరిచారు.

విదేశాంగశాఖమట్టుకు అవునని గానీ కాదని గానీ వ్యాఖ్యానించలేదు.

వియత్నామ్ సమస్యపైన, ఇతర సమస్యలపైన అమెరికా చర్చలను కొనసాగిస్తున్నప్పటికి అందుకు విరాకరిస్తున్న చైనా కారణ గమనార్హమని విదేశాంగ శాఖవారు అంటున్నారు.

అక్రమమైన సమ్మెలను నివారించడానికి కఠినతరమైన చర్యలు

కలకత్తా సభలో కేంద్ర కార్మిక మంత్రి జగజీవనరామ్ ప్రకటన

కలకత్తా, మే 4 (పి. టి. ఐ)

పరిశ్రమలలో అక్రమంగా జరిగే సమ్మెల విషయంలో కార్మికశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగజీవనరామ్ అన్నారు.

ఈ సమ్మెలవల్ల పరిశ్రమలకుమాత్రమే గాక కార్మికులకు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా హాని కలుగుతున్నదని ఆయన అన్నారు

భారత వాణిజ్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటయిన ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ అక్రమమైన సమ్మెలను నివారించడానికి గ్రైవెన్సెస్ చర్యలను గురించి తగు సూచనలు చేయాలని కార్మిక సంఘాలను కోరినట్లు యాజమాన్యుల సంఘాలు కూడా ఈ విషయంలో తమ సూచనలను అందజేయాలని ఆయన అన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కార బాధ్యత తమ మేనేజర్లు మధ్యతరగతి ఉద్యోగులకు వదలి వేయడానికి బదులుయజమానులు కార్మికులతో సరాసరి సంబంధాలు నెరపుకొని వారి సమస్యను సానుభూతితో చాకచక్యంగా పరిష్కరించుకోవాలని యజమానులే స్వయంగా శ్రద్ధ తీసుకొని సానుభూతితో వ్యవహరిస్తే తప్పక సత్ఫలితాలు కలుగుతాయని మన దేశంలో కార్మికులలోనే ఈ స్వభావం ఉన్నదని శ్రీ జగజీవనరామ్ అన్నారు.

వాల్కాట్, డోంజీలపై కేసు విచారణ

తాత్కాలిక నిలుపుదల

మద్రాసు హైకోర్టు ఉత్తర్వు

మద్రాస్, మే 4 (పి టి ఐ.)

వాల్కాట్ డోంజీలపై పూమపళ్ళ సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టులో జరుగుతున్న విచారణను జాక్కాలికంగా ఆపివేస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పి. కృష్ణమూర్తి నేడు ఉత్తర్వు జారీచేసారు.

వాల్కాట్ డోంజీలపైగల పోర్టరి. మోసం తదితర అభియోగాల విచారణను పూనమలి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టునుండి ఎగ్మూరులోని చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టుకుగాని, మద్రాసు సిటి సెషన్సుజడ్జి కోర్టు గానీ బదలీచేయాలనికోరుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకులు చేసిన దరఖాస్తును న్యాయమూర్తి పి. కృష్ణమూర్తి కొట్టి పరిశీలనకు స్వీకరించారు.

ఆనకట్ట పడిపోయిన దుర్ఘటనలో 96 మంది మరణం

సోవియా మే 4 ఎ ఎఫ్ పి

బల్గేరియా అనకట్ట పడిపోయిన సమటన పలితంగా 96 మంది మరణించారని అధికారులు ప్రకటించారు ఈ సమటన మొన్న జరిగింది బల్గేరియా పశ్చిమంలోని 1613 అళ్లు ధ్వంసమైనవి ఈ సమటనకు గురయిన ప్రాంతాన్ని పునరావాసానికి ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిషన్ ఈ వివరాలను వెల్లడించింది

ఢిల్లీలో బుద్ధ జయంత్యుత్సవాలు

న్యూఢిల్లీ, మే 4 (పి టి ఐ)

బుద్ధుని 2510 వ జయంతిఉత్సవాలు నేడు ఇక్కడ జరిగాయి. ఈసందర్భంగా పశ్చిమ ప్రార్థనలు బుద్ధుని బోధనలపై ఉపన్యాసాలు ఏర్పాటైనవి.

మనిషి తప్పు కూలిన ఫలితంగా 14 మంది మరణం

పెషావర్, మే 4,(రాయిటర్)

డాల్ అనే గ్రామంలో ఒక మనిషి పై కప్పుకూలిన ఫలితంగా 14 మంది మృతిచెందారు 21 మంది గాయపడ్డారు.

నిజామాబాద్‌లో బాపూజీ గ్రంథాలయం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 4

స్థానిక బాపూజీ గ్రంథాలయం ఎన్నికలు ఇటీవల శ్రీ ఆచార్య మొహియుద్దీన్ అధ్యక్షతన జరిగినవి

శ్రీ కె. రామస్వామి అధ్యక్షులు శ్రీ గంగారెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ యస్. రుక్మారెడ్డి కార్యదర్శిగా ఎన్నికైనారు.

భీమవరంలో రైతుల చర్చా గోష్ఠి

విజయవాడ, మే 4 (పి. టి. ఐ)

పశ్చిమ గోదావరిజిల్లాలో పరిధ్యాం పండించే రైతులు ఈ నెల 12వ తేదీన భీమవరంలో ఒక గోష్ఠి జరపనున్నట్టు పశ్చిమ గోదావరిజిల్లా రైతులసంఘ కార్యదర్శి శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రకటించారు.

సన్-సిప్

నగరధ్వనికి కానుక!

మీకు అత్యంత ప్రియకరమైన సన్-సిప్ పళ్ల రసాలు ఇప్పుడు కావలసినంతగా లభ్యం అవుతున్నవి కనుక మీకు తృప్తి చేకూరేవరకు వీటిని త్రాగి ఆనందించండి. చెట్టున పండిన పండునుంచే చేతితో తాకకుండానే, ప్రాచ్య ఖండంలోకెల్లా అత్యంత పెద్దది అయిన ఫ్యాక్టరీలో ఈ రసాలు రత్నాలలోపికి పట్టబడుతున్నవి. కాగా సన్-సిప్ పళ్ల రసాలు సర్వదా పుల్లగాను, స్వచ్ఛంగాను, అత్యంత రుచికరంగాను ఉంటాయి.

ఉచితం!

మే అవ తేదీనుండి, ఎంపికచేయబడిన సన్-సిప్ సేవర్ ప్రదర్శించిన, ఎస్కోర్ట్ సిప్ ఫోనికి కావలసిన, పరుపు ఉన్నంతవరకు, మీ సన్-సిప్ ను ఉచితంగా పొంది ఆనందించండి.

రాయ్ & సన్స్
ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: ఓ.ఎ. కాన్నాట్ ప్లేస్, మిడిల్ సర్కిల్, న్యూ ఢిల్లీ.
ఫ్యాక్టరీ: కూకట్‌పల్లి, హైదరాబాద్.
బ్రాంచీలు: కలకత్తా, షిల్లాంగ్, బొంబాయి, కాండ్ల.

Printed by K. R. Ramakrishna B.A. for the Proprietors of the Andhra Bhoomi Ltd., 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.